జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 196 విశాఖపట్నం | శుక్రవారం 01 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00


# 8 మంది ఐఏఎస్‌లకు జైలుశిక్ష..

## ఏపీ హైకోర్టు సంచలనాత్మక తీర్పు..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన ఎనిమిది మంది ఐఏఎస్‌లకు జైలు శిక్ష విధిస్తూ ధర్మాసనం తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుతో ఎనిమిది ఐఏఎస్ అధికారులు హైకోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. పొరపాటు అయ్యిందని.. భవిష్యతలో ఇలాంటిది పునావృతం కాకుండా చూస్తామని విన్నవించుకున్నారు. ఐఏఎస్‌ల క్షమాపణలను అంగీకరించిన హైకోర్టు.. జైలుశిక్షకు బదులుగా ఏడాది పాటు ప్రతినెలలో ఒకరోజు సంక్షేమ హాస్టల్‌కు వెళ్లి సేవ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఏడాది పాటు సంక్షేమ హాస్టల్‌లో ఒక్కపూట భోజనం పెట్టాలని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు సీనియర్ ఐఏఎస్‌లు విజయ్‌కుమార్, శ్యామలరావు, గోపాలకృష్ణ ద్వివేది, బుడితి రాజశేఖర్, శ్రీలక్ష్మి, గిరిజాశంకర్, వాడ్రేవు చినవీరభద్రుడు, ఎంఎం నాయక్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే.. కోర్టు ధిక్కరణ కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధానంగా గ్రామ సచివాలయ భవనాలను హైస్కూల్ ప్రాంగణాలు, ఇతర ప్రభుత్వ స్థలాల్లో నిర్మించడాన్ని హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. వాటిని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల నేపథ్యంలో హైకోర్టు కోర్టు ధిక్కరణ కేసును నమోదు చేసింది. కోర్టు ఆదేశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హైకోర్టు ధిక్కరణ కేసును ఇనీషియేట్ చేసిన హైకోర్టు గురువారం విచారణ ప్రారంభించింది. విచారణ అనంతరం ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్రంలోని ఎనిమిది మంది సీనియర్ ఐఏఎస్ అధికారులకు రెండు వారాల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

## సమగ్ర భూసర్వేతో దేశానికే...

# ఏపీ ఒక దిక్సూచి కావాలి

## ముఖ్యమంత్రి వైఎస్. జగన్

తాడేపల్లి: లంచాలకు, అవినీతికి తావులేకుండా సమగ్ర భూ సర్వే జరగాలని, ఈ విషయంలో దేశానికే రాష్ట్రం దిక్సూచిగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంపై గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా.. సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను సీఎం జగన్‌కు అధికారులు అందించారు. అంతేకాదు సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సీఎం జగన్ పరిశీలించారు. ఏప్రిల్ 5వ తేదీకల్లా భూ సర్వేకోసం 41 అత్యాధునిక డ్రోన్లు సర్వే పనుల్లో నిమగ్నమవుతాయని, వేగవంతంగా పనులు చేయడానికి మరో 20 డ్రోన్లను కూడా కొనుగోలు చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఆపై సీఎం జగన్ అధికారులతో.. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అవినీతి.. లంచాలకు తావులేకుండా అత్యంత పారదర్శక పద్ధతుల్లో ఇది జరగాలని సీఎం వైఎస్ జగన్.. అధికారులకు సూచించారు. అనుసరించాల్సిన విధానాలు, ఎస్ఓపీలను తయారు చేయాలని, రికార్డులను ఎవ్వరూ మార్చలేని విధంగా, ట్యాంపర్ చేయలేని విధంగా రూపొందించాలని ఆదేశించారు. కేవలం ఎలక్ట్రానిక్ పద్ధతుల్లోనే కాకుండా, ఫిజికల్ రికార్డులు కూడా తయారుచేయాలని, ఆ ఫిజికల్ డాక్యుమెంట్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులతో చెప్పారు. సబ్ డివిజన్‌కోసం దరఖాస్తు పెట్టిన వెంటనే సర్వే జరిగేలా చూడాలన్న సీఎం జగన్.. అంతిమంగా సచివాలయాల స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగాలని స్పష్టం చేశారు.



# విద్యుత్ ఛార్జీల పై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆగ్రహం




అమరావతి: పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గురువారం నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రంబమైన ప్రదర్శన మయూర జంక్షన్ మీదుగా తిరిగి ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకుంది . అనంతరం అక్కడ రాస్తారోకో చేశారు. మడమ తిప్పిన సీఎం.. మాట తప్పిన సీఎం, పెరిగిన ధరలకు హద్దే లేదా ఏలే వాడికి సిగ్గే లేదా అంటూ నినాదాలు చేశారు. టాటా రోకోతో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు బి.అశోక్, సిపిఐ నాయకులు పి.మల్లిక్ మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి బారాలు వేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరవడం కాయమని అన్నారు. ఛార్జీలు తగ్గించకుంటే పోతే టిడిపికి పట్టిన గతే వైసీపీకి పడుతుందని హెచ్చరించారు. నిరసన సందర్భంగా పోలీసులు భారీగా మోహరించారు .ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా అనంతపురం నందు గల పవర్ ఆఫీస్ దగ్గర ఐదు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా అక్రమంగా అరెస్టు చేసి ఒకటవ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా కరెంటు చార్జీలు పెంచి పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలపైన భారాలు వేసిందిన విమర్శించారు. అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించకపోతే గతంలో చంద్రబాబుకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రకటించారు.



# హైదరాబాద్‌లో డ్రగ్స్‌కు యువకుడి బలి

హైదరాబాద్: హైదరాబాద్‌లో డ్రగ్స్‌కు ఓ విద్యార్థి బలయ్యాడు. బీటెక్ విద్యార్థి గోవాకు వెళ్లి డ్రగ్స్ తీసుకుంటున్నాడు. డ్రగ్స్‌కు అలవాటుపడి విద్యార్థి పేషెంట్‌గా మారాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ తీసుకొని మరణించిన తొలి కేసు ఇదే. వారం రోజుల్లోనే తీవ్ర అస్వస్థకు గురై విద్యార్థి మృతి చెందాడు. గతంలో గోవా నుంచి డ్రగ్స్ తెచ్చి (మిగతా 2లో..)

# ఆ వాదనలో నిజం లేదు: ట్రాన్స్ కో ఎండీ




విజయవాడ: ప్రస్తుతం 230 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ ఉందని.. ట్రాన్స్‌కో ఎండీ శ్రీధర్ అన్నారు. వేసవి దృష్ట్యా వినియోగం పెరిగిందని.. అదనపు విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, విద్యుత్ వినియోగంలో 50 శాతం జనాభా 75 యూనిట్లలోపు టారిఫ్‌లోకి వస్తారన్నారు. 50 శాతం మంది ప్రజల మీద పెరిగిన విద్యుత్ ఛార్జీలు భారం స్వల్పంగానే ఉంటుందని తెలిపారు. ప్రజల కోరిక మేరకే టెలిస్కోపిక్ విధానం అమలు చేస్తున్నామని.. ఈ విధానంతో ప్రజలపై పెద్దగా భారం పడదని శ్రీధర్ అన్నారు. "విద్యుత్ ఛార్జీల సవరణ ద్వారా ప్రజలపై పడే భారం స్వల్పమే. (మిగతా 2లో..)

# కాంగ్రెస్ వల్లే నేను రాజ్యసభకు రాగలిగాను: విజయసాయిరెడ్డి ఛలోక్తి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ఆనాడు మా మీద తప్పుడు కేసులు బనాయించడం వల్లనే నేను రాజ్యసభకు రాగలిగానని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఛలోక్తి విసిరారు. ఆయనతోపాటు రానున్న రెండు నెలల్లో పదవీ విరమణ చేస్తున్న 72 మంది రాజ్యసభ సభ్యులకు వీడ్కోలు పలికేందుకు గురువారం రాజ్యసభలో జరిగిన ప్రత్యేక సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. తనను రాజ్యసభకు ఎంపిక చేసి పంపించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ చైర్మన్‌గా క్రమశిక్షణ, విలువలను, సభా మర్యాదను కాపాడేందుకు కృషి చేస్తున్న మీ నాయకత్వంలో ఈ సభలో సభ్యుడిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నట్లు (మిగతా 2లో..)



## సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధి నుంచి ..

# 36 జిల్లాలకు మినహాయింపు

న్యూఢిల్లీ : సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం పరిధి నుంచి ఈశాన్య రాష్ట్రాల్లోని 36 జిల్లాలను మినహాయిస్తూ కేంద్ర ప్రభుత్వం గురువారం సంచలన నిర్ణయం తీసుకుంది. అస్సాంలోని 23 జిల్లాలు, మరో జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, మణిపూర్‌లోని 6 జిల్లాలు, నాగాలాండ్‌లోని 7 జిల్లాలకు ఈ మినహాయింపు లభించింది. 1958 సెప్టెంబరు 11 నుంచి అమల్లోకి వచ్చింది. ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడటం కోసం ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం అవసరమని భావించిన చర్యలను సాయుధ దళాలు అమలు చేయడానికి ఈ చట్టం అనుమతి ఇస్తుంది. తీవ్రవాదుల శిక్షణ స్థావరాలను ధ్వంసం చేయడం, వ్యక్తుల మరణానికి దారి తీసే విధంగానైనా చర్యలు చేపట్టడం, వారంట్ లేకుండా వ్యక్తులను అరెస్టు చేయడం వంటివాటికి అవకాశం కల్పిస్తుంది. ఈ చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్ చాలా కాలం నుంచి ఉంది. గత ఏడాది డిసెంబరు 4న నాగాలాండ్‌లోని మోన్ జిల్లా, ఓటింగ్ గ్రామస్థలను ఉగ్రవాదులుగా భావించి, వారిపై సాయుద దళాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు సామాన్యులు ప్రాణాలు కోల్పోయారు. ఆగ్రహోదగ్రులైన గ్రామస్థులు సాయుధ దళాల వాహనాలను తగులబెట్టి, ధ్వంసం చేశారు. ప్రతిస్పందించిన భద్రతా దళాలు మరోసారి కాల్పులు జరపడంతో మరొక ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ చట్టాన్ని రద్దు (మిగతా 2లో..)






ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# సత్తెనపల్లికి ముఖ్యమంత్రి ఉగాది కానుక

సత్తెనపల్లి :ప్రజాపాలన : సత్తెనపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం పట్ల రెండు నియోజకవర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఉగాది పర్వదినానికి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన కానుకగా భావస్తున్నామని, ఇది మా అదృష్టమని లిసత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల శాసనసభ్యులు అంబటి రాంబాబు, నంబూరి శంకరరావులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని అంబటి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అంబటి మాట్లాడు తూ.. సత్తెనపల్లికి ఒక సరికొత్త శోభ రానుందన్నారు.వేగంగా అభివృద్ది చెందే అవకాశం వస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి జిల్లాల పునర్విభజన ప్రకటించగానే.. ఇరువురం శాసనసభ్యులం వేగంగా స్పందించామని, సత్తెనపల్లిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయంతో వెంటనే సంప్రదించామన్నారు. వారు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. నరసరావుపేట జిల్లా ప్రకటనతో ఈ రెండు నియోజకవర్గాలు జంటనగరాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు.పరిపాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సరళీకృత విధానాలతో విప్లవాత్మకమైన ముర్పులు ముఖ్యంత్రి జగన్‌మోహనరెడ్డి పరిపాలనతోనే సాధ్యమైందన్నారు. గతంలో ఏళ్లతరబడి పాలించిన వారికి ఇలాంటి సంస్కరణలు సాధ్యంకాలేదన్నారు. అదంతా ఉత్తుత్తి ప్రజల వద్దకు పాలన్నారు. సంక్షేమ ఫలాలు పారదర్శకంగా నేరుగా లబ్దిదారులకు గడపగడకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనన్నారు. కొండమోడు, పేరేచర్ల రహదారికి కూడా మోక్షం కలగనుందన్నారు. డిపిఆర్ దశ పూర్తి కావచ్చిందన్నారు. తాత్కాలిక ఉపశమనంగా రూ. 12కోట్లతో మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయన్నారు.

ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం: ఎమ్మెల్యే నంబూరి పరిపాలన సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో అధికారగణం ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. జిల్లాల పునర్విభజనలో పెకూరపాడు నియోజకవర్గంలోని కొన్ని మండలాలు గురజాల, కొన్ని మండలాలు గుంటూరు రెవెన్యూ డివిజన్‌లో ఉండటాన్ని గమనించి వెంటనే సిఎంఓ కార్యాలయంలో సంప్రదించి, ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సత్తెనపల్లిని రెవెన్యూ డివిజన్ చేయమని కోరామన్నారు.ఆయన సానుకూలంగా స్పందించడం, ఇటీవల మంత్రివర్గం ఆమోదించడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలకు సత్తెనపల్లి అందుబాటులో ఉంటుందన్నారు. గతంతో పోలీస్ సర్కిల్స్ కూడా పిడుగురాళ్ల, మంగళగిరి పరిధిలో ఉండేవన్నారు. ఈ సమస్యను కూడా నేరుగా డిజిపిని కలిసి వివరించా మన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఒకే పోలీస్ డివిజన్ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు ఇరిగేషన్, విద్యుత్ శాఖల సర్కిల్ కార్యాలయాలు కూడా మార్పులు చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రభుత్వం పారదర్శకంగా, జనరంజకంగా పరిపాలన అందిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రానున్న రెండేళ్లలలో సమానంగా కొనసాగనున్నా యన్నారు. రాజుపాలెం నుండి బెల్లంకొండ, క్రోసూరు, అమరావతి మండలాలను కలుపుతూ రెండు వరుసల రహదారిగా అభివృద్ధికి వంద కోట్ల రుణం మంజూరైందన్నారు. కృష్ణా నదిపై వంతెన నిర్మిస్తే అచ్చంపేట మండలం అభివృద్ధికి కేంద్రబిందువు అవుతుందన్నారు.




ఈ సమావేశంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, ఏఎంసి చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, పెదకూరపాడు నాయకులు కంచేటి సాయిబాబు,మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, జిల్లా రైతు సలహామండలి సభ్యులు కళ్లం విజయభాస్కరరెడ్డి,రాజుపాలెం జడ్‌పిటిసి సభ్యులు దొంతిరెడ్డి సునీతారెడ్డి, పెదకూరపాడు ఎంపిపి ఈదా సాంబిరెడ్డి, చిన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నకరికల్లు కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, ఎంజెఆర్ లింగారెడ్డి, బానులింగారెడ్డి, అచ్యుత శివప్రసాద్, స్థానిక కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ఆ వాదనలో నిజం లేదు: ట్రాన్స్ కో ఎండీ

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయం ప్రభుత్వానిది కాదు.. ఏపిఈఆర్సీది. గతంలో దీర్ఘకాలిక విద్యుత్ సరఫరా ఒప్పందాలు అధిక ధరలకు చేసుకున్నారు. బొగ్గు ధరల కారణంగా గతంలో కొన్ని యూనిట్లు మూసేయాల్సి వచ్చింది. ప్రస్తుతం వేసవి కారణంగా డిమాండ్ పెరిగింది. అందుకే 230 మిలియన్ యూనిట్లు వినియోగం అవుతోంది. వాస్తవానికి సాధారణ రోజుల్లో 180 మిలియన్ యూనిట్ల వినియోగం మాత్రమే ఉంటుంది. దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంటే తీవ్ర నష్టం జరుగుతుంది. పీపీఏల రద్దు వల్లే ప్రస్తుతం ఛార్జీలు పెరిగాయన్న వాదన నిజం కాదు. పీపీఏలను ప్రభుత్వం రద్దు చేయలేదు. ధరలను సమీక్షించమనే ప్రభుత్వం కంపెనీలను కోరింది. సెకీ నుంచి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేస్తున్నాం. ఉచిత విద్యుత్ సరఫరా కోసమే సెకీ నుంచి కొనుగోలు చేసిన విద్యుత్తును వినియోగిస్తామని" శ్రీధర్ తెలిపారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్‌కు యువకుడి బలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో అమ్ముతున్న యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో అరెస్ట్ అయిన వారిలో మృతిచెందిన విద్యార్థి కూడా ఉన్నాడు. మృతిచెందిన విద్యార్థి ఇతర ప్రాంతాల నుంచి డ్రగ్స్ తెచ్చి హైదరాబాద్‌లో అమ్మేవాడని పోలీసులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ వల్లే నేను రాజ్యసభకు రాగలిగాను: విజయసాయిరెడ్డి ఛలోక్తి

(మొదటి పేజీ తరువాయి)

విజయసాయిరెడ్డి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చెన్నైలో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న తాను రాజ్యసభ సభ్యుడి స్థాయికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సభా కార్యక్రమాలలో తనకు సలహాలు, సూచనలు ఇచ్చిన కాంగ్రెస్ సభ్యులు జైరాం రమేష్‌కు తన గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. అలాగే రాజ్యసభకు ఎన్నికైన సమయంలో తనకు మార్గదర్శనం చేసిన అకాలీదళ్ సభ్యులు నరేష్ గుజ్రాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సాఫ్ట్ బాల్ ఫైనల్ పోటీలలో నాగార్జున విశ్వవిద్యాలయం జట్టు విజయకేతనం




వినుకొండ మార్చి 31(ప్రజాపాలన ప్రతినిధి): ఈనెల 30వ తారీఖున గుంటూరు నాగార్జున విశ్వ విద్యాలయంలో జరిగిన. అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్ బాల్( జాతీయ స్థాయిలో) నిర్వహించిన ఫైనల్ ఫైనల్ పోటీలలో నాగార్జున విశ్వవిద్యాలయం జట్టు విజయకేతనం ఎగరవేసి బంగారు పతకాన్ని సాధించింది. ఇందులో శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బి. ఏ. మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్.రాము తన ప్రతిభను కనపరచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇది కళాశాలకు మరియు వినుకొండ పట్టణానికి గర్వకారణమని ఈ విజయం సాధించిన రాము ను మరియు ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. కృష్ణవేణి లను ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస రావు మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

## పెదకాకాని లో సిపిఎం సి ఐ టి యు ప్రజా సంఘాల ధర్నా

పొన్నూరు మార్చ్31 (ప్రజా పాలన ప్రతినిధి) : ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం సి ఐ టి యు ప్రజా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని పత్రికల్లో చెబుతుందని పెదకాకాని మండలం లో ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న సుందరయ్య కాలనీ ఎస్ టి కాలనీ ,స్వర్ణపురి కాలనీ ,ఎన్టీఆర్ కాలనీ ,వడ్డెర కాలనీ, జాన్ స్వర కాలనీలకు పట్టాలు ఇవ్వలేదని. ప్రభుత్వ భూముల్లో ఇండ్లు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్న కాలనీలకు పట్టాలు మంజూరు చేసి మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ధర్నా అనంతరం పెదకాకాని మండలం తాసిల్దార్ దానియేలు కు పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. అనంతరం తాసిల్దార్ దానియేలు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

## జిల్లాలో రాయితీలు అందడంలో జాప్యం వల్ల నష్టపోతున్న పరిశ్రమలు

ఒంగోలు(ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ వేదికగా పరిశ్రమలకు రాయితీలు త్వరగా అందించాలని ప్రకటించినా,జిల్లా నూతన కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తొందరగా డిఐపిసి అందజేయాలని తెలిపినా జిల్లాలో పరిశ్రమలకు రాయితీలు లభించడంలో అత్యంత జాప్యం జరుగుతుందన్నారు వి.భక్తవత్సలం.ఈ రాయితీలు, ఇన్ సెంటివ్ లు ఆలస్యం కావడంతో వాటిని వడ్డీ కి కట్టాల్సిన పరిస్థితి వస్తుందని వాపోయారు.జాప్యం కారణంగా గత 3 సంవత్సరాల నుండి ఇండస్ట్రీ ఇప్పటికే 100 కోట్ల కు పైగా నష్టపోయిందన్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని తొందరగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.2000/- స్పాన్సర్ షిప్ ప్రకటించిన అంబేద్కర్ సేవా సమాజం ప్రెసిడెంట్ మండపాటి ప్రేమానంద్ కుమార్



కర్లపాలెం 31 మార్చి (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" అనే కార్యక్రమానికి అంబేద్కర్ సేవా సమాజం ప్రెసిడెంట్ మండపాటి ప్రేమానంద కుమార్ ?2,000/- స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.1000/- స్పాన్సర్ షిప్ ప్రకటించిన బండి ప్రేమకుమారి



బాపట్ల 31 మార్చి (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" అనే కార్యక్రమానికి బండి ప్రేమ కుమారి బాపట్ల రూ. 1,000/- స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ బహుజనులందరూ ముందుకు వచ్చి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శాంతి కళ్యాణం

పొన్నూరు మార్చ్31 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణం లోని శ్రీ వీరాంజనేయ స్వామి జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రము నందు గురువారం ఉదయం శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయ స్వామి వారి శాంతి కళ్యాణం జరిగింది. కళ్యాణ మహోత్సవం లో స్వామివార్లను దివ్య వైభోగంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్చారణల తో అంగరంగ వైభవంగా కల్యాణం జరిపించారు. భక్తులు ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి తుల్లి మిల్లి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## నీటి కోసం ఇక్కట్లు



రాజుపాలెం ప్రజాపాలన :అప్పుడే ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఫలితంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దీనికితోడు భూగర్భజలాలు సైతం అడుగంటిపోతున్నాయి. రాజుపాలెం ఆర్ అండ్ ఆరు సెంటర్ నీటి ఎద్దడితో 'దాహోమో రామచంద్రా' అంటూ తాగునీటి కోసం గగ్గోలు పెడుతున్నారు , .వాటర్ ట్యాంక్ పైప్‌లైన్లకు మరమ్మతులు అవసరం కావడమే దీనికి కారణం. ప్రజల దాహార్తిని గమనించిన సర్పంచ్ పులిబండ్ల అశోక్ తన సొంత నిధులతో వాటర్ టాంక్ ద్వార నీరు పంపిణీచేసి ప్రజల మన్నలను పొందారు ,పైప్ లైన్ మరమత్తులు అయ్యేంతవరకు మంచినీరు పంపిణి చేస్తానని హామీ ఇచ్చారు ,ఈ కార్య క్రమంలో కేదారి నాగేశ్వరరావు ,బిట్ర రాజశేఖర్ ,పాల్వాయి అదినారాయణ తదితరులు పాల్గోన్నారు .

## 36 జిల్లాలకు మినహాయింపు

చేయాలనే డిమాండ్ మరింత ఊపందుకుంది. నాగాలాండ్‌లో ఈ చట్టాన్ని ఉపసంహరించే అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని గత ఏడాది ఏర్పాటు చేసింది. గత ఏడాది డిసెంబరు 23న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వై పట్టోన్, టీఆర్ జెలియాంగ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పాల్గొన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, మంచి నిర్ణయాలు తీసుకునే సత్తాగల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం అత్యంత ముఖ్యమైన చర్యను చేపట్టిందని తెలిపారు. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం ప్రకారం నాగాలాండ్, అస్సాం, మణిపూర్ రాష్ట్రాల్లోని కల్లోలిత ప్రాంతాలను తగ్గించాలని నిర్ణయించిందన్నారు. అనేక దశాబ్దాల అనంతరం ఈ చర్యను తీసుకున్నట్లు తెలిపారు.

## ఇనిమెట్ల అంగన్వాడి సెంటర్లలో వింత వింతలు



రాజు పాలెం ప్రజాపాలన: జడ్పీటీసీ దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి గారు ఇనిమెట్ల లో అంగన్వాడి సెంటర్స్ తనిఖీ చేస్తున్నట్లు తెలుసుకున్న ఇనిమెట్ల 47వ అంగన్వాడి సెంటర్ టీచర్ షేక్ కాసిం బి జెడ్ పి టి సి గారు మా సెంటర్కు వస్తే ఆకు కూర ఏది అని అడుగుతారని గబగబా నాలుగు పచ్చిమిరపకాయలు, 2 టమాట, 4 ఆకులు గిన్నెలో వేసి పొయ్యి మీద పెట్టి ఉంచారు,( పిల్లలు అందరూ భోజనం అయిపోయే సమయానికి) అదే సమయానికి జడ్పిటిసి గారు సెంటర్ కు రాగా పిల్లలు భోజనం చేస్తున్నారు, పిల్లలకి భోజనం వడ్డీద్దామని గిన్నెలు చూడగా అన్నం లేకపోవడంతో పిల్లలకి భోజనం చాలకుండా ఎందుకు వండారు అని అడగ్గా,మా సెంటర్ లోని పిల్లలందరికీ 1 కేజీ 650 గ్రాములు మాత్రమే వండమన్నారు అని తెలిపారు, టీచర్స్ ని మీరు భోజనం చేశారా అని జడ్పిటిసి అడగగా మా ఉన్నతాధికారులు మమ్మల్ని ముందే తిని రుచి చూడాలి అన్నారని మేము ముందే తిన్నాము అనడంతో,వండింది కొద్దిగ, అందులో సగం మీరే తింటే పిల్లలు ఏమి తినాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు, అదే విధంగా 45 సెంటర్లో అంగన్వాడి టీచర్ భారతి ఆకుకూరలు వండకుండా వండినట్లు చెప్పడంతో, పిల్లలు వండలేదు అని చెప్పారు

# అధికారులను బెదిరిస్తే సహించేది లేదు



సత్తెనపల్లి : ప్రజాపాలన :విధినిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తే సొంతపార్టీ వారైనా, రోజూ నా ప్రక్కనే ఉండే వారైనా, ప్రతిపక్ష నేతలైనా సరే సహించేది లేదని, నీతివంతమైన పాలన అందిస్తున్నామని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఆయన ఎక్స్ అఫిషియో సభ్యుని హెూదాలో పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి పురపాలక సంఘం చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షత వహించారు. కౌన్సిల్ సమావేశంలో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష సభ్యులకు, పుష్‌కాట్ల కొనుగోలులో నిర్లక్ష్యం వహించిన అధికారులకు శాసనసభ్యులు అంబటి రాంబాబు సున్నితంగా చురకలంటించారు. ముందుగా జనసేన కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ మాట్లాడుతూ సచివాలయాల్లో కౌన్సిలర్‌ల భర్తలు కూర్చుని, ఇతర నాయకులు సిబ్బందిని బెదిరించి, అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించగా అంబటి పై విధంగా స్పందించారు. అంబటి మాట్లాడుతూ ఆధారాల్లేని ఆరోపణలు చేయడం సహేతుకం కాదన్నారు. నిర్దిష్టమైన ఫిర్యాదు ఉంటే పరిశీలించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని రంగిశెట్టి సుమన్ ఆరోపణకు సమాధానమిచ్చారు. మురుగు కాల్వలలో వ్యర్థాలను తొలగించడం నిరంతర ప్రక్రియని, కౌన్సిలర్‌లు తరచూ గమనిస్తుండాలని ఆయన సూచించారు. పాత మార్కెట్ ప్రాంతంలోని బాలాజీ ఫ్యీ స్వీట్స్ దుకాణ నిర్మాణంపై పలువురు ప్రశ్నించారు. అంబటి మాట్లాడుతూ బాలాజీ దుకాణ యజమాని నాకు బంధువేమీ కాదని, ఆయనకు దోచి పెట్టేది ఏదీ లేదన్నారు. నింబంధనల ప్రకారం బహిరంగ వేలం పాట నిర్వహించామని రూ. 15లక్షల డిపాజిట్, నెలకు రూ. 50 వేల అద్దెను చెల్లిస్తున్నాడన్నారు. గతంలో వావివాల కాంప్లెక్స్ గదుల అద్దె విషయంలో ఏం జరిగిందో అందరకి తెలిసిందేనన్నారు. వారి పేర్లు వెల్లడిరచడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం పోటీలు పడి వేలంపాటలు పాడుకుని గదులను దక్కించుకున్నారని వివరంచారు. టిడిపి కైన్సిలర్ తురకామేరి గ్రేస్ మాట్లాడుతూ దాతల సహకారంతో వార్డులో డస్ట్‌బిన్‌లను పంపిణీ నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అనంరతం ఆమె మాట్లాడుతూ గత యేడాది 8వ నెలలో 15 పుష్‌కాట్ల కొనుగోలుకు 1.85 లక్షలతో కౌన్సిల్ తీర్మానం చేశామని, నేటికి అవి పారిశుధ్య సిబ్బంది వద్దకు చేరక పోవడంతో వారు పారిశుద్య తరలింపు కష్టంగా మారిందన్నారు. అధికారులు స్పందిస్తూ గత కమీషనర్ ప్రభుత్వం నుండి వచ్చే అవకాశం ఉందని పేర్కొనడంతో వాహనాలు కొనుగోలు చేయలేదని సమాధానవివ్వడంతో అంబటి ఆగ్రహించి 6 నెలలుగా ఏం చేస్తున్నారని, ప్రభుత్వం నుండి స్పష్టమైన సమాచారం లేకపోతే టెండర్ పిలవకుండా ఇప్పటి వరకు ఎలా ఉన్నారని చురకలంటించారు. కౌన్సిల్ తీర్మానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెంటనే పుష్‌కాట్‌లు కొనుగోలు చేయాలని ఆదేశించారు. సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించారు. పురపాలక సంఘంలో ఈ ఏడాది ఆస్థి పన్ను 97.61 శాతం వసూలు కావడంతో ఎమ్మెల్యే అధికారులను అభినందించారు. వసూలు లక్ష్యాలు అధిగమించిన 5, 8, 13 సచివాలయాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కమీషనర్ కొలిమి షమ్మి, కౌన్సిలర్‌లు అచ్యుత శివప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూల రద్దుపై అభిప్రాయ సేకరణ జరపాలి



నరసాపురం, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : ఏపీపీఎస్సీ పరీక్షలు అన్నిటికీ ఇంటర్వ్యూలను రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తాడివాడ రమేష్ బాబు ఖండించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వైకాపా పబ్లిక్ సర్వీస్ కమిషన్ గా మారిందని విమర్శించారు. గ్రూప్ 1 పరీక్షలకు తప్పనిసరిగా ఇంటర్వ్యూలు నిర్వహించాలనిఏపీపీఎస్సీ పరీక్షలు అన్నింటికీ ఇంటర్వ్యూలు రద్దు చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను పునరాలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన విధంగా పేపర్ లీకేజీ జరిగితే కష్టపడి ప్రిపేర్ అయిన అభ్యర్థులు నష్టపోవాల్సి ఉంటుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఏపీపీఎస్సీలో పారదర్శకత లోపించిందని ఏపీపీఎస్సీ సభ్యులుగా వైసిపి కార్యకర్తలే ఉండడం దురదృష్టకరమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉండవలసిన ఏపీపీఎస్సీని రాజకీయమయం చేశారని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిని కూడా ఏపీపీఎస్సీ మెంబరుగా నియమించడం చూస్తే ఏపీపీఎస్సీపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఏపీపీఎస్సీ ఇంటర్వ్యూల రద్దు ఆలోచనపై మేధావులతో అభిప్రాయ సేకరణ జరపాలని ఈ సందర్భంగా రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పాలా శివప్రసాద్, కార్యవర్గ సభ్యులు తిరుమాని ప్రశాంత్, పెంద్ర శ్రీను పాల్గొన్నారు.

## పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేయాలి



నరసాపురం, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్, పాలకేంద్ర భవనాలను వేగంగా పూర్తిచేయడానికి అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిపెట్టి సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో నాడు-నేడులో పాఠశాలల అభివృద్ధిలో భాగంగా తూర్పుతాళ్ళు హైస్కూల్ 10 అదనపు తరగతి గదులకు రూ. 1కోటి 20 లక్షలు,%ఎ% ముత్యాలపల్లి హైస్కూల్ 10 అదనపు తరగతి గదులకు రూ. 1కోటి 20 లక్షలు, మొగల్తూరు హైస్కూల్ 8 అదనపు తరగతి గదులకు రూ. 96 లక్షలు, కొప్పర్రు హైస్కూల్ 8 అదనపు తరగతి గదులకు రూ. 96 లక్షల నిధులు మంజూరయ్యాయని మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణాలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పురోగతిలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వేగంగా పూర్తయ్యేలా అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని శాసనసభ్యులు ఆదేశించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ డిఈ కెడిఆర్ స్వామి, జె.ఈ లు నాగేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు.

## ఫ్యానుకు ఓటేసినందుకు అదే ఫ్యానుకు సామాన్యులు ఉరివేసుకుంటున్నారు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి :పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీసిపిడిసిఎల్ వారి కార్యాలయం ముం దుమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బైఠా యించి నిరసన తెలియజేసిన అనంతరం వారి కా ర్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగ్గా ఆమె మాట్లాడుతూరాష్ట్రంలో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరుసార్లు వి ద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచింద న్నారు ఈరోజు ఏడవసారి విద్యుత్ చార్జీలు పెంచ డానికి సిద్ధమైందన్నారుసామాన్య ప్రజానీకం పడు తున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి సామాన్యు డికి న్యాయం చేయాలని చెప్పడానికి మేము ఈరోజు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాల యా నికి వస్తుంటే ఇక్కడ కూడా పోలీసు బలగాలతో అడ్డు కోవడం హేయమైన చర్యఅన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పై పన్ను, చెత్తపై పన్ను, పెట్రోలు, డీజిల్ పై అద నపు పన్నులు,ఓటీఎస్ పేరుతో డబ్బులు వసూళ్లు, వి ద్యుత్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రజానీకాన్ని ఈ ప్రభు త్వం లూటీ చేస్తుందనిఎద్దేవాచేశారురాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చే యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా కౌన్సిలర్లు, మహిళ నే తలు, తెదేపానేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి 3 కోట్లు మంజూరు: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చ్31ప్రజా పాలన ప్రతినిధి:ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ కామ న్ గుడ్ ఫండ్ నిధుల నుంచి మంజూరైన 3,05,1 0,0 00రూ దేవాలయాల అభివృద్ధి మరియు పునర్ని ర్మాణం పనులను చేపట్టడానికి ప్రభుత్వం ఈ నిధులను కేటాయించిందని ప్రభుత్వవిప్ సామినేనిఉదయ భా ను తెలిపారు. దీనిలో భాగంగాపెంటేల వారిగూడెం దా సాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం. జగ్గ య్యపేట శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవాలయం రాజగోపురం నిర్మాణం. మక్కపేట శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం. జగ్గయ్యపేట శ్రీ సీతారామ స్వామి దేవాలయం మరియు ముఖమం డపం పునర్నిర్మాణం ముండ్లపాడు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వాహనశాల,కిచన్ రూమ్ ని ర్మాణం. పైన చెప్పిన దేవాలయాల అభివృద్ధి పనులకు దేవాదాయ శాఖ నిధులను కేటాయించడం చాలా సంతోషంగా ఉంది అని అలాగే ఈ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్తు చార్జీలను వెంటనే తగ్గించాలి: వామపక్షాల డిమాండ్




ఒంగోలు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు మోయలేని భారంగా పెంచిన విద్యుత్తు చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండు వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల నాయకులు కిరోసిన్ దీపాలు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్ర సందర్భంగా వైఎస్సార్సీపీ అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలు పెంచమని అలాగే నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని ప్రకటించిన అప్పటి ప్రతిపక్షనేత ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నేడు పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు మోయలేని విధంగా విద్యుత్తు చార్జీలను పెంచారని, ఏపీలో అమలుచేస్తున్న ఈ విద్యుత్తు చార్జీల టారిఫ్ భారత దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అన్నారు. అసలే మూడు విడతలుగా సంభవించిన కరోనా మహమ్మారి నుండి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని అలాంటి ఈ సమయంలో ఈ విధంగా విద్యుత్తు చార్జీల పెంపు సరైన పద్ధతికాదని తెలిపారు. అసలే వేళాపాళా లేని విద్యుత్తు కోతలతో సతమతమవుతున్న ఈ పరిస్థితుల్లో విద్యుత్తు చార్జీల పెంపు అనేది మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లు అవుతుందని వారు అన్నారు. గత ఏడాది సర్ చార్జీల పేరుతో ఆంధ్రప్రదేశ్ లోని వ్యాపారులతో పాటు సామాన్య ప్రజల నడ్డివిరగ గొట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ ఏడాది పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు మోయలేని భారంగా విద్యుత్తు చార్జీలను పెంచారని రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గమనించి వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు వామపక్షాల నాయకులు ప్రయత్నం చేస్తున్న సమయంలో అదే సమయంలో అద్దంకి బస్టాండుకి చేరుకున్న ఒంగోలు వన్టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాషిణి దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా అడ్డుకున్నారు. ఈ సమయంలో వామపక్ష పార్టీల నాయకులకు ఒంగోలు వన్టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాషిణికి మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ఆందోళనా కార్యక్రమం చేపట్టడం సమంజసం కాదని సీఐ సుభాషిణి వామపక్షాల నాయకులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పీవీఆర్ చౌదరి, ఎస్డీ సర్దార్, సీపీఎం నాయకులు గంగవరపు రమేష్ తో పాటు పలువురు వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన జిల్లాల ఏర్పాటులో కందుకూరుకి అన్యాయం



కందుకూరు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికన నూతన జిల్లాలను ఏర్పాటు చేసే విషయంలో కందుకూరు నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని స్థానిక బిజెపి నాయకులు రాఘవయ్య అన్నారు. ఇప్పటివరకు రెవిన్యూ డివిజనుగా ఉండి ప్రకాశంజిల్లాలో కొనసాగుతున్న కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు పార్లమెంటులో కలపడం జరిగిందని ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయమని కందుకూరు విషయమై నియోజకవర్గ పరిధిలోని ఏ ఒక్క నాయకుడు కూడా కనీసం స్పందించడం లేదని కాబట్టి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ నాయకులను చిత్తు చిత్తుగా ఓడించాలని బిజెపి నాయకులు రాఘవయ్య కందుకూరు నియోజకవర్గ ప్రజలను కోరారు. ఇటీవల కందుకూరుకు జరిగిన అన్యాయంపై తీవ్రస్థాయిలో గళమెత్తిన స్థానిక బిజెపి సీనియర్ నాయకులు కూడా రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ నాయకులను వాళ్ళను ఓడించాలని పిలుపునిచ్చారు. బుధవారం కందుకూరు పట్టణంలో కందుకూరికి జరుగుతున్న అన్యాయంపై విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో బిజెపి నాయకులు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇటీవల కాలంలో తీసుకున్న నిర్ణయాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. కందుకూరు నియోజకవర్గం నెల్లూరుకి దాదాపు వందకిలోమీటర్ల పైనే ఉంటుందని ఒంగోలుకి కేవలం నలభై కిలోమీటర్ల దూరం మాత్రమేనని కాబట్టి కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంజిల్లాలో ఉంచాలని బీజేపీ నాయకులు కోరారు.

## పోలీసు ఉద్యోగుల పిల్లలకు ప్రకాశంజిల్లా ఎస్పీ మాలికా గార్గ్ ప్రోత్సాహం



ఒంగోలు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపర్చి ఐఐటీ కాన్పూరు కళాశాల నందు సీటు సాధించిన పోలీసు కానిస్టేబులు యస్.పూర్ణాంజనేయరాజు కుమార్తె యస్.జాహ్నవిని జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ ఈ రోజు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సాహంగా పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఇరవై ఐదు వేల రూపాయల చెక్కు మరియు చదువులో మార్గదర్శకంగా ఉపయోగపడే రస్సెల్ గ్రంథాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కుటుంబానికి చెందిన పిల్లలు ఐఐటీ కాన్పూరు వంటి ప్రతిష్టాత్మక కళాశాలలో సీటు సాధించటం అభినందనీయమని, చదువులో మంచి మార్కులు సాధిస్తున్న పోలీసు పిల్లలపై చదువుల్లో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువుకునే రోజుల్లోనే ఖచ్చితమైన లక్ష్యం ఎంచుకోవాలని సూచించారు. పోలీసు విధులు అంటేనే చాలా కష్టంతో కూడుకున్నవని, కుటుంబంతో గడపడానికి చాలా తక్కువ సమయం ఉంటుందని, అయినప్పటికీ వారి పిల్లల చదువుల కోసం మంచి గైడెన్స్ ఇస్తూ, కష్టపడి, అన్ని వసతులు సమకూరుస్తున్నారని అందువలన ప్రతి పోలీసు యొక్క పిల్లలు బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు, జిల్లాకే కాక దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జాహ్నవిని కష్టపడి మంచి క్రమశిక్షణ, గైడెన్స్ ఇస్తూ చక్కగా చదివించిన ఆమె తల్లిదండ్రులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ ఎస్సై వి.వేమన, విధ్యార్ధిని యొక్క తల్లిదండ్రులు యస్.పూర్ణాంజనేయ రాజు మరియు సునీత పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్స్, మోటార్ సైకిళ్లకు పూలదండలతో నిరసన




నరసరావుపేట. మార్చి 31.( ప్రజాపాలన ప్రతినిధి) :ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ , పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ ఇచ్చిన ఆదేశాల మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీతంగాపెంచిన పెట్రోల్ ,డీజల్, గ్యాస్ ధరలు కి నిరసనగా నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లు,మోటార్ సైకిళ్ళ కు పూలదండ లు వేసి డప్పు వాయిస్తూ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పెంచి ప్రజలకి పగలే చుక్కలు చూపిస్తున్నారు, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం మోడీ రేట్లు పెంచకుండా ఎన్నికల లో లబ్ధి పొంది ఎన్నికల ఫలితాలు రాగానే పెట్రోల్ డీజల్ గ్యాస్ సిలిండర్ల రేట్ల బాదుడు మోస పూరితంగా మొదలు పెట్టారు. రాజకీయాలే ధ్యేయంగా మానవత్వం లేకుండా పాలన చేస్తున్న మోడీ గవర్నమెంట్ ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాగనంపే కార్యక్రమము చేయగలదని ప్రజలందరూ ఆలోచించు కునే సమయము ఆసన్నమయింది అని కాంగ్రెస్ పార్టీ నీ పరిపాలనలో కి తెచ్చుకొలేక పోతే దేశ ప్రజలు భవిష్యత్తు అంధకార మవుతుంది అని, కాంగ్రెస్ పార్టీ పెట్రోల్ రేట్లు తగ్గించే వరకు అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమము లో మైనార్టీ జిల్లా నాయకులు ఎస్.ఎం బాషా ,జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ కాయ ల బాజీ,జిల్లా కోశాధికారి సీదా కృష్ణ, మాబుజాను, ఉదయ్, కాజా, స్వర్ణ శ్రీను,రవికిషోర్, భారత్,కొండలు,ప్రేమ్ , బాబీ తదితరులు పాల్గొన్నారు.

## వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు విధించొద్దు



పొన్నలూరు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. జిల్లాలోని పొన్నలూరు మండలంలో ప్రస్తుత ఈ వేసవి కాలంలో విద్యుత్తు కోతలతో సామాన్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత పదిహేను రోజుల నుండి విద్యుత్తు కోతలు ఎక్కువగా జరుగుతున్నాయని, రాత్రిపూట సమయంలో విద్యుత్తు లేకపోవడం వలన చిన్న పిల్లలు మరియు వృద్ధులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. మరీ ముఖ్యంగా పల్లెటూళ్లలో విషసర్పాలు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయని, ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి వేళల్లో విద్యుత్తుకి ఎటువంటి అంతరాయం లేకుండా అధికారులు చూడాలని వారు కోరారు. ఈ విద్యుత్తు సమస్య గురించి పై అధికారులతో కూడా మాట్లాడి త్వరగా సమస్యను పరిష్కరించాలని పొన్నలూరు మండలం అసిస్టెంటు ఇంజనీరుకి జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇకమీదట కూడా ఇదేవిధంగా విద్యుత్తు కోతలు ఉంటేతమ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పొన్నలూరు మండల ప్రజలకు, విద్యుత్తు అధికారులకు తెలిపారు. జనసేన పార్టీ ఎప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనపర్తి మనోజ్ కుమార్, షేక్ ఖాజావలి, సుబ్రహ్మణ్యం, శ్రీను, షరీఫ్, గఫూర్, ఖాజావలి, లక్ష్మణ్, తిరుమలరెడ్డి, భార్గవ్ పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 01, ఏప్రిల్ 2022


## 'ఈశాన్యం'లో సామరస్యం

సరిహద్దుల విషయంలో తరచు సంఘర్షించుకుంటున్న ఈశాన్య రాష్ట్రాలన్నిటికీ ఆదర్శంగా అస్సాం, మేఘాలయ మంగళవారం ఒక ఒప్పందానికొచ్చాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంతా బిశ్వా శర్మ, మేఘాలయ ముఖ్యమంత్రి కొన్రాడ్ సంగ్మా మంగళవారం ఈ ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా అర్ధ శతాబ్దిగా ఇరు రాష్ట్రాల మధ్యా సాగుతున్న సుదీర్ఘ వివాదానికి తెరదించారు. రాష్ట్రాల మధ్య సరిహద్దులపై వివాదా లుండటం ఈశాన్య రాష్ట్రాలకే పరిమితమైన సమస్య కాదు. కానీ ఈశాన్య రాష్ట్రాల్లో అవి తరచు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఏళ్ల తరబడి సహాయ శిబిరాల్లో సాధారణ పౌరులు తలదాచు కోవడం అక్కడ కనబడుతుంది. అస్సాం-నాగాలాండ్ మధ్య 2014 ఆగస్టులో దాదాపు పక్షం రోజులపాటు ఘర్షణలు చెలరేగి 14 మంది చనిపోగా, అనేకమంది ఆచూకీ లేకుండా పోయారు. గృహదహనాలు సైతం చోటుచేసుకున్నాయి. 1985లో అయితే ఆ రెండు రాష్ట్రాల పోలీసులూ పరస్పరం కాల్పులు జరుపుకోవడంతో వందమంది వరకూ మరణించారు. ఉద్రిక్తతలున్నప్పుడు సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంప్రదింపులు జరుపుకోవడం, పరిస్థితులు అదుపు తప్ప కుండా చూడటంలాంటివి చేయకపోవడం వల్ల సమస్యలు మరింత జటిలమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అస్సాం, మేఘాలయ ఒక అవగాహనకు రావడం హర్షించదగ్గ పరిణామం. అస్సాం నుంచి కొన్ని ఇతర రాష్ట్రాల మాదిరే మేఘాలయ కూడా 1972లో విడివడి కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రెండింటిమధ్యా 885 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. అయితే అప్పర్ తారాబరి, గజంగ్ రిజర్వ్ ఫారెస్టు, బోక్లాపారా, లాంగ్‌పీ, నాంగ్వా తదితర 12 ప్రాంతాల్లో నిర్ణ యించిన సరిహద్దులు వివాదాస్పదమయ్యాయి. తమకు న్యాయబద్ధంగా చెందాల్సిన ప్రాంతాలను అస్సాంలోనే ఉంచారన్నది మేఘాలయ ఆరోపణ. ఈ కారణంగానే అది అస్సాం పునర్విభజన చట్టం 1972ని సవాల్ చేస్తూ న్యాయస్థానానికి ఎక్కింది. అటు అస్సాం సైతం మేఘాలయ కోరు తున్న స్థానాలు బ్రిటిష్ కాలంనుంచే తమ ప్రాంత అధీనంలో ఉండేవని వాదిస్తూ వస్తోంది. అస్సాంకు కేవలం మేఘాలయతో మాత్రమే కాదు... నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం లతో కూడా సరిహద్దు వివాదాలున్నాయి. ఆ వివాదాలు అనేకసార్లు హింసకు దారితీశాయి. ఇంత క్రితం ఈశాన్య రాష్ట్రాలను ఏలే ముఖ్యమంత్రుల్లో చాలామంది కాంగ్రెస్ వారే అయినా, కేంద్రంలో ఆ పార్టీ నేతృత్వంలోనే చాన్నాళ్లు కేంద్ర ప్రభుత్వాలు కొనసాగినా వివాదాల పరిష్కారానికి అవి ఏమాత్రం తోడ్పడలేదు. పరిస్థితులు అదుపు తప్పినప్పుడు ఉద్రిక్త ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ బలగా లను దించడం, ఉద్యమించే పౌరులపై అణచివేత చర్యలు ప్రయోగించడం మినహా చేసిందేమీ లేదు. అందువల్లే గత యాభైయ్యేళ్లుగా సరిహద్దు సమస్యలు సజీవంగా ఉంటున్నాయి. చొరవ, పట్టుదల, చిత్తశుద్ధి, ఓపిక ఉండాలేగానీ పరిష్కారం కాని సమస్యలంటూ ఉండవు. ఎక్కడో ఒకచోట ప్రారంభిస్తే వివాదాలపై అన్ని పక్షాలకూ అవగాహన ఏర్పడుతుంది. ఇచ్చిపుచ్చు కునే విశాల దృక్ప థాన్ని ప్రదర్శిస్తే, స్వరాష్ట్రంలో ఆందోళన చెందుతున్నవారిని ఒప్పించగలిగితే సమస్యలు పటాపంచ లవుతాయి. కానీ ఆ చొరవేది? ఈశాన్య రాష్ట్రాలు భౌగోళికంగా చైనా, మయన్మార్, బంగ్లాదేశ్ వంటి దేశాలతో సరిహద్దులను పంచుకుంటాయి. మిలిటెంట్ సంస్థలు ఆ దేశాల సరిహద్దుల వద్ద ఆశ్రయం పొందుతూ ఈశాన్య రాష్ట్రాల్లో తరచూ దాడులకు దిగడం రివాజు. ప్రభుత్వాలు తమ సమయాన్నంతా శాంతిభద్రతలకే వెచ్చించే పరిస్థితులుండటం మంచిది కాదు. అందుకే ఆలస్యంగానైనా అస్సాం, మేఘాలయ రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందం కుదరడం సంతోషించదగ్గది. అయితే ఇప్పుడు కుదిరిన ఒప్పందంతోనే అస్సాం, మేఘాలయ మధ్య ఉన్న వివాదాలన్నీ సమసిపోతాయని భావించలేం. మొత్తం 12 అంశాలకు సంబంధించి వివాదాలుంటే ఇప్పుడు ఆరింటి విషయంలో ఒప్పందం కుదిరింది. రాజీ కుదిరిన ప్రాంతాలు మొత్తం సరిహద్దులో 70 శాతం. మిగిలిన 30 శాతంలో 36 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఉంది. అయితే ఈ విషయమై అస్సాంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించినప్పుడు దాదాపు అన్ని పార్టీలూ ప్రభుత్వ ముసా యిదాపై వ్యతిరేకత వ్యక్తం చేశాయి. 'ఇచ్చిపుచ్చుకునే' పేరుతో మేఘాలయకు ఉదారంగా ఇస్తున్నదే ఎక్కువనీ, ఆ రాష్ట్రం మాత్రం బెట్టు చేస్తున్నదనీ ఆ పార్టీలు విమర్శించాయి. అయితే అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలు ఒకటి గుర్తుంచుకోవాలి. సమస్యను నాన్చుతూ పోవడం వల్ల అవి మరింత జటిలమవుతాయి. ఏళ్లు గడిచేకొద్దీ కొరకరాని కొయ్యలుగా మారతాయి. ఒకపక్క బ్రహ్మపుత్ర నది ఏటా ఉగ్రరూపం దాలుస్తూ జనావాసాలను ముంచెత్తుతుంటుంది. ఈశాన్య రాష్ట్రాల్లో ఈనాటికీ మౌలిక సదుపాయాలు అంతంతమాత్రమే. అక్కడ తగినన్ని పరిశ్రమలు లేవు. యువకులకు ఉపాధి అవకాశాలు కూడా తక్కువ. ఆ ప్రాంత అభివృద్ధికంటూ చేసే వ్యయంలో సామాన్యులకు దక్కేది స్వల్పమే. ఈ పరిస్థితులు ఎల్లకాలం ఇలాగే ఉండటం మంచిది కాదు. ఇప్పుడు కుదిరిన ఒప్పందం ఎలాంటి అడ్డంకులూ లేకుండా సవ్యంగా సాగిపోవాలనీ, ఇతర అంశాలపై కూడా సాధ్యమైనంత త్వరగా రెండు రాష్ట్రాలూ అంగీకారానికి రావాలనీ ఆశించాలి. నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం సైతం సరిహద్దు వివాదాల పరిష్కారానికి ఇదే మార్గంలో కృషి చేస్తే ఈశాన్యం ప్రశాంతంగా మనుగడ సాగించగలదు.

## మూడు ముక్కలాట ముగియలేదా?




అమరావతిని రాజధానిగా కొనసాగించాలని, రైతులతో కుదుర్చుకున్న చట్టబద్ధ ఒప్పందం ప్రకారం వారికి కేటాయించిన ప్లాట్లను అభివృద్ధిపరిచి ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మార్చి 3న వెలువరించిన తీర్పులో స్పష్టం చేసింది. దీంతో రాజధాని విషయంలో నెలకొన్న సంక్షోభం సమసిపోయినట్టే అని ప్రజలందరూ సంతోషించారు. మూడో నెల, మూడో తేదీ నాడు రాజధాని విషయంలో జరుగుతున్న మూడు ముక్కలాటకు కోర్టు ముగింపు పలికిందని అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెడుతుందని ఆశించారు. అయితే మార్చి 24న అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి రాజధాని విషయంపై చర్చించారు. ఆ చర్చలో భాగంగా శాసన వ్యవస్థకు నిర్దిష్టమైన విధానం ఉంటుందని, అటువంటి వ్యవస్థను చట్టం చేయకూడదంటూ కోర్టులు ఆదేశించజాలవని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఆధారంగానే మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నామని, ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించి అసెంబ్లీయే సుప్రీం అని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు వ్యాఖ్యలు శాసన వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన బాధ్యతలు, హక్కులను కట్టడి చేసేవిగా ఉన్నాయని శాసనసభాపతి తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. దీంతో రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం ఆడుతున్న మూడు ముక్కలాటకు మరోసారి తెరలేపినట్టయింది. రాజధాని ప్రాంత రైతులతో పాటు ప్రజా సంఘాలు, అన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వ్యవహారశైలిపై దుమ్మెత్తి పోశారు. రాజధాని రైతుల సుదీర్ఘ పోరాటం తరువాత న్యాయస్థానం ఇచ్చిన తుది తీర్పుపై ఇప్పుడు మళ్ళీ చర్చించడం, కోర్టు తీర్పుకి వ్యతిరేకంగా మాట్లాడడం అంటే రాజ్యాంగ వ్యతిరేకం, కోర్టు ధిక్కారం, ప్రజాధనం దుర్వినియోగమే అని అనేకమంది విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్యాంగ నిర్మాతలు ముందు చూపుతో అన్ని వ్యవస్థలకు పరిధులు స్పష్టంగా ఏర్పాటు చేశారు. మెజారిటీ ఉంది కదా అని ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే రాజ్యాంగం చూస్తూ ఊరుకోదు. అధికారం చేతిలో ఉంది కదా అని నలహాదారులను నియమించుకున్నట్టు ఎవరిని పడితే వారిని కలెక్టర్లుగా నియమించుకోగలరా? ఇష్టారీతిన ప్రజాధనాన్ని ఖర్చుపెట్టగలరా? ఏకపక్షాన ఎవరికి వారు ఎన్నికలు నిర్వహించుకోగలరా? సొంతగా తీర్పులు ఇచ్చుకోగలరా? సాధ్యం కాదు. రాజధాని విషయానికి వస్తే, రైతులకు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించడం రాజ్యాంగ వ్యతిరేకం. ఆ విషయం ఈ ప్రభుత్వానికి తెలియంది కాదు. కాకపోతే వ్యక్తిగత కక్షలు, ఓ వర్గంపై పెంచుకున్న కక్ష, తనదంటూ మార్కు ఉండాలనే కాంక్షతో మూడు రాజధానులు అంటూ మొండి పట్టుదలతో ఒక మూర?పు నిర్ణయానికి శ్రీకారం చుట్టింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. దానితో పాటు భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టింది. ఆ ప్రాంతాన్ని స్మశానంతోను, ఎడారితోను పోల్చి అవమానించింది. ఓ కులానికి అంటగట్టి నిందలు చేసింది. ముంపు ప్రాంతం అంటూ ఒకసారి, మూడు పంటలు పండే ప్రాంతం అంటూ మరోసారి ఆరోపణలు చేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేసిన రైతులను శారీరకంగానూ, మానసికంగానూ నానా ఇబ్బందులకు గురిచేసింది. అయినా కూడా పట్టువదలని విక్రమార్కుల్లా ఆ ప్రాంత ప్రజలు చేసిన పోరాటం ఫలించి న్యాయవ్యవస్థ సుదీర్ఘ చర్చ జరిపి ఇచ్చిన తుది తీర్పుపై ఇప్పుడు ప్రభుత్వం విమర్శలు గుప్పించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమే. ఈ ప్రాంతంపై ప్రేమ ఉంది కాబట్టే ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నానని చెపుతున్న ముఖ్యమంత్రి తన నివాసానికి కొద్దిపాటి దూరంలో దాదాపు ఎనిమిది వందల రోజులకు పైగా దీక్షలు చేసిన రైతులను ఎందుకు కనీసం పలకరించలేకపోయారో, ఎందుకు భరోసా ఇవ్వలేకపోయారో అసెంబ్లీలో చెపితే బాగుండేది. దానితో పాటు తాను ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అమరావతే రాజధానిగా అంగీకరిస్తున్నాం అని చెప్పి ఇప్పుడు మాట మార్చడం ఎంతవరకు సబబో చెప్పి ఉండాల్సింది. గత ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఖర్చుపెట్టిన వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఎందుకు దుర్వినియోగం చేయాల్సివచ్చిందో చెప్పాల్సింది. అంతే కాకుండా ఉత్తరాంధ్రలో వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం లాంటి ప్రాంతాల్లో కాకుండా అభివృద్ధి చెందిన వైజాగ్ నగరాన్ని, అదేవిధంగా రాయలసీమలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురంలో కాకుండా కర్నూలును రాజధానులుగా ఎందుకు నిర్ణయించుకున్నారో వివరించాల్సింది. ఇవేమీ మాట్లాడకుండా తమ అహం దెబ్బతిందనే అక్కసుతో మరోసారి రాజధాని విషయంలో మూడుముక్కలాటకు తెరలేపడం ఎంతవరకు సబబో జగన్‌రెడ్డి ప్రభుత్వమే ఆలోచించుకోవాలి. ఆర్టికల్ 258 (3) ప్రకారం ఒక రాజధాని నగరాన్ని నెలకొల్పేందుకు శాసనసభకు పార్లమెంటు ఇచ్చిన అధికారాన్ని ఏపీ శాసనసభ వినియోగించుకుంది. అలా అమరావతిని రాజధానిగా ఏకగ్రీవంగా ఎంచుకున్న తరువాత, మళ్ళీ మరోసారి చట్టం చేయడానికి, మార్చడానికి, విభజించడానికి అసెంబ్లీకి అధికారం లేదు. ఆర్టికల్ 4 కింద ఈ విషయంలో సర్వహక్కులూ పార్లమెంటువే. చట్టం చేసుకునే హక్కు ఒక్కసారి మాత్రమే శాసనసభకు ఉంటుంది. అది ఒకసారి ఏపీ శాసనసభ వినియోగించుకున్నది. రాజ్యాంగం ప్రకారం ఇది ఒక్కసారి మాత్రమే ఉండే అధికారం. హైకోర్టు తన తుది తీర్పులో చెప్పిందీ ఇదే. ఈ విషయం జగన్‌రెడ్డి ప్రభుత్వానికి తెలియకపోవడం విడ్డూరం. ఏ ప్రభుత్వమైనా కొత్తగా అధికారం చేపట్టినప్పుడు అంతకుముందు నెలకొన్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలే తప్ప, కొత్తగా సమస్యలు సృష్టించకూడదు. దానికి పూర్తి విరుద్ధంగా ఉన్న జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలూ రోడ్డున పడ్డారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది, సమస్యను సృష్టించిన ప్రభుత్వమే. ఇన్నాళ్ళూ కాలవశాన రాచరికాలు, రాజకీయ కారణాలతో పన్నెండు రాజధానులు వదులుకొన్న ఆంధ్రులు, నాయకుల అనాలోచిత నిర్ణయాలతో మరోసారి రాజధానిని వదులుకోవడానికి సిద్ధంగా లేరనే విషయం జగన్ ప్రభుత్వం గ్రహించాలి. మొండి పట్టుదలకు పోకుండా ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి, రాజధాని రైతులకు చేయాల్సిన న్యాయంపై దృష్టి పెట్టాలి.

## బడ్జెట్‌పై చర్చించటమైనా మనకు వచ్చా?

ప్రజాస్వామ్యం పరిణతి చెందే క్రమంలో రాష్ట్ర శాసన సభలో, శాసన మండలిలో, పార్లమెంటు ఉభయ సభల్లో చోటు చేసుకోవాల్సిన చర్చల సరళి కూడా అదే మోతాదులో పరిణతి చెందాలి. దురదృష్టవశాత్తూ బడ్జెట్ అనగానే, అదేదో బ్రహ్మ పదార్థం అయినట్లు, అంకెలకే పరిమితమైనట్లు మన దేశంలో ఒక అభిప్రాయం ప్రబలిపోయింది. అన్ని స్థాయిలలోనూ అదే దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టగానే సహజంగా జరిగేది అధికార పార్టీ సభ్యులు దాన్ని ఆహా ఓహో అని పొగడడం, ప్రతిపక్ష సభ్యులు దాన్ని పనికిమాలిన బడ్జెట్ అని విమర్శించడం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇదే ధోరణి. ప్రతి రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాగుంది అనడం, అధికారంలో లేనప్పుడు సప్పగా వుంది అనడం కూడా మామూలే!బడ్జెట్ అనేది నిధుల కూర్పు. ఈ కూర్పు ఎలా ఉండాలి అనే విషయం మీదను, అది రాష్ట్రాలకు కానీ, దేశానికి కానీ ఎలా ఉపయోగపడాలి అనే విషయం మీదను సుదీర్ఘమైన కసరత్తు జరుగుతుంది. నిధుల కూర్పులో అప్పులు కూడా ఒక భాగమే. గత శతాబ్ది అరవయ్యవ దశకం తరువాతి కాలం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతున్నది. తదనుగుణంగానే మన భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా అభివృద్ధి చెందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేవలం 190 కోట్ల రూపాయలే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కూడా డాక్టర్ చెన్నారెడ్డి గారి హయంలో కేవలం 680కోట్ల రూపాయలే. ఇప్పుడేమో లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లు చూస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రణాళికా విభాగం. ప్రభుత్వ బడ్జెట్‌కు, ప్రయివేట్ బడ్జెట్?కు చాలా స్పష్టమైన తేడా ఉంటుంది. ప్రభుత్వ బడ్జెట్?కు మొదలు ఏయే రంగం మీద ఎంత వ్యయం చేయాలి, అవసరాలు ఎలా ఉన్నాయి వంటి విషయాలపై కూలంకషంగా చర్చించి ఒక ప్రణాళిక తయారు చేస్తారు. ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పన్నులు వేసే అధికారం ఉంటుంది. ఆ పన్నులు ఎక్కువ వేశారా, తక్కువ వేశారా అన్నది తేలేది ప్రజాకోర్టులలోనేఅంటే ఎన్నికలలో. ప్రజాస్వామ్యంలోని గొప్పదనమే అది. నిధుల కూర్పులో రాష్ట్రానికి వచ్చే పన్నులు, కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా, ఆర్థిక సంఘం ఇచ్చే గ్రాంట్స్, పన్నేతర రెవెన్యూ, మార్కెట్ బారోయింగ్స్ భాగంగా ఉంటాయి. ఇవన్నీ కలిపిన సమాహారమే బడ్జెట్. ఇలాంటి నిధుల కూర్పులో రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన హాండ్ బుక్ లెక్కల ప్రకారం అనేక విషయాల్లో తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం అయినప్పటికీ అద్భుతాలు సాధిస్తున్నదని స్పష్టమవుతున్నది. ఇక తెలంగాణ రాష్ట్రం చేస్తున్నదన్న అప్పుల విషయానికొస్తే ప్రస్తుతం ఉన్న విజ్డమ్ ఆఫ్ ఎకానమీ ప్రకారమైనా, ఎకనామిక్ డైనమిక్స్ ప్రకారమైనా అలాంటి అప్పులను అప్పుగా పరిగణించకూడదు. దాన్ని వనరుల సమీకరణగా పరిగణించాలి. వనరులు అనేవి రకరకాల పద్ధతుల్లో వస్తాయి. పన్నుల ద్వారానో, పన్నేతర రెవెన్యూ ద్వారానో, మార్కెట్ బారోయింగ్స్ ద్వారానో ఇలా దానికి రకరకాల మార్గాలున్నాయి. వీటన్నిటి విషయంలోనూ తెలంగాణ రాష్ట్రం కఠోర క్రమశిక్షణ పాటిస్తున్నది. ఈ ప్రక్రియలో గతంలో ఎన్నడూ లేనటువంటి పారదర్శకతను ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. ఉదాహరణకు రైతుబంధు కింద ఏభై వేల కోట్ల రూపాయల పైచిలుకు నిధుల విడుదల, వినియోగం పూర్తి పారదర్శకతతో జరిగింది. అప్పుల విషయానికి వస్తే దేశంలోని 28 రాష్ట్రాల్లో అప్పులు చేసే క్రమంలో తెలంగాణది 25వ స్థానం. అంటే, తెలంగాణ కంటే ఎక్కువ అప్పులు చేసిన రాష్ట్రాలు దేశంలో 24 ఉన్నాయి. బడ్జెట్ విషయంలో జరిగే చర్చల్లో కీలకాంశాలు మరుగున పడుతున్నాయి. అవి చర్చించే స్థాయికి రాష్ట్ర శాసనసభ రావాలి. భారతదేశంలో విత్తవిధానం కానీ, ఆర్థికపరమైన అంశాల మీద నియంత్రణ కానీ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉన్నది. ఏ రాష్ట్ర ఆర్థిక విధానమైనా దీనికి లోబడి ఉండాల్సిందే. కొద్దిమేరకే స్వేచ్ఛ ఉంటుంది. కేంద్రం వ్యవహారం గొప్పగా ఉంటే దేశమంతా గొప్పగా ఉంటుంది. ఈ పరిస్థితిపై రాష్ట్రాల శాసనసభలు సమీక్ష చేయాలి. తదనుగుణంగా చర్చ జరగాలి. ఉదాహరణకు రాష్ట్రాల మార్కెట్ బారోయింగ్స్ వ్యవహారమే తీసుకుందాం. దీనికి సంబంధించి ఒక చట్టం ఉన్నది. దాన్నే ఎఫ్ఆర్‌బిఎమ్ లేదా ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మానేజ్‌మెంట్ అంటారు. దేశానికి పెద్దగా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా నేటి కేంద్ర ప్రభుత్వం, ఆ రీతిలో వ్యవహరించటం లేదు. ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కేంద్రం బలంగా, రాష్ట్రాలు బలహీనంగా ఉండాలన్నట్టు వ్యవహరిస్తోంది. ఇది ఫెడరల్ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే, అనారోగ్యమైన, అప్రజాస్వామిక చర్య. భవిష్యత్తులో అనేక సమస్యలకు దారి తీస్తుంది. ఈ పెడధోరణి ఆశించతగింది కాదు. భారతదేశం రాష్ట్రాల సమాఖ్య అనే విషయం రాజ్యాంగం మొట్టమొదటి పేజీలోనే ఉన్నది. అలాంటప్పుడు రాష్ట్రాల ఉనికి లేకుండా చేస్తాం, రాష్ట్రాలను అణచిపెడతాం అనే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలు సమంజసం కాదు. మరొక్క విషయం కూడా దృష్టిలో ఉంచుకోవాలి. కేంద్ర ప్రభుత్వ పనితీరు తెలంగాణ రాష్ట్రంతో పోల్చి చూస్తే ఏమంత బాగాలేదు. ఈ విషయాన్ని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం పనితీరుకు, కేంద్రం పనితీరుకు చాలా తేడా ఉన్నది. తలసరి ఆదాయం చూసినా, జీడీపీ చూసినా, ఇంకా ఏవిధంగా చూసినా కేంద్రం చాలా వెనుకబడి ఉన్నది. రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం వెల్లడి చేసిన లెక్కల ప్రకారం జీడీపీలో కేంద్ర ప్రభుత్వ అప్పుల శాతం 58.5. అంటే కేంద్ర ప్రభుత్వం 58.5 మేరకు అప్పులు తీసుకున్నది. ఈ రోజు భారతదేశం చేసిన అప్పు రూ. 152లక్షల కోట్లు. రాష్ట్రాలకు ఇచ్చేది మాత్రం 25శాతం మాత్రమే. రాష్ట్రాలకు ఒక నీతి, కేంద్రానికి ఇంకొక నీతి ఉంటుందా? కేంద్రంపైన ఇంకెవరూ ఉండరు కాబట్టి, వాళ్లను అడిగేవారు ఎవరూ లేరు కాబట్టి, ఇష్టమొచ్చినట్లు నిధుల సమీకరణ చేస్తారు. రాష్ట్రాలను మాత్రం తొక్కి పెడతారు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తిని చాలా భయంకరంగా దెబ్బతీస్తున్నది. ఈ విషయంపై శాసనసభలో సమీక్ష జరగాల్సిన అవసరం ఉన్నది. కేంద్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోవడానికి కరోనా కేవలం సాకు మాత్రమే. కరోనా రాకముందే దేశ ఆర్థిక అభివృద్ధి తిరోగమన దిశగా పయనించింది. తెలంగాణ సాధించిన తరహాలో కేంద్రం అభివృద్ధి ఉంటే బాగుండేది. ఏడు సంవత్సరాల కాలంలో దేశం జీడీపీ 124 లక్షల కోట్ల రూపాయల నుంచి 236 లక్షల కోట్లకు పెరిగింది. అదే సమయంలో ప్రతి ఏటా తెలంగాణ లక్షల కోట్ల సంపదను పెంచుకుంటూ పోయింది. భారతదేశ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 38.7 శాతం ఎక్కువ. కేంద్ర ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాల మూలంగా తెలంగాణకు సమకూరాల్సిన మరో మూడు లక్షల కోట్ల రూపాయల సంపద సమకూరకుండా పోయింది. ఇదిలా వుండగా 2025 సంవత్సరానికల్లా 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీ అని భ్రమలు కలిగిస్తున్నది కేంద్రం. అది ఎప్పటికి నేరవేలాలో భగవంతుడికే తెలియాలి. ఇటీవల పార్లమెంటులో కేంద్రం వెలువరించిన లెక్కల ప్రకారం ప్రస్తుతానికి 3.1 ట్రిలియన్ డాలర్ ఎకానమీలోనే ఉన్నాం. భవిష్యత్తులో వాళు చెప్పినట్లుచేరుకోవాలంటేప్రతి సంవత్సరంనిరంతరంగా16శాతంకనీసగ్రోత్ వుండాలి.

## మే 18,19 తేదీల్లో అమెజాన్ సంభవ్ సదస్సు

గుంటూరు,ప్రజాపాలన మార్చి31:మే నెల 18 మరియు 19 తేదీల్లో అమెజాన్ సంభవ్ సదస్సు మూడో ఎడిషన్ నిర్వహించనున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది . రెండు రోజుల పాటు వర్చువల్ పద్ధతిలో నిర్వహించే ఈ మెగా సదస్సులో విధాన నిర్ణేతలు , ప్రముఖ పారిశ్రామికవేత్తలు , పరిష్కారకర్తలు , స్టార్టప్లు , అమెజాన్ నాయకులు పాల్గొంటారు . అమెజాన్ సంభవ్ 2022 కోసం రిజిస్ట్రేషన్లు ఇప్పుడు amazon.in/smbhav లో ప్రారంభమయ్యాయి . ప్రతి సంవత్సరం అమెజాన్ సంభల్లోని ఒక కీలకాంశం ప్రతియేటా ఇచ్చే ' అమెజాన్ సంభవ్ అవార్డులు '. ఇది వారి వారి రంగాలలో గణనీయమైన పురోగతి సాధించి , ఆత్మనిర్భర్ భారత్ను నిర్మించడానికి దోహదపడిన వ్యాపారాలు , ఆవిష్కర్తలు , వ్యక్తులను గుర్తిస్తుంది . గత సంవత్సరం 11 విభాగాల్లో 1200 కు పైగా వ్యాపారాలు , ఆవిష్కర్తలు , వ్యక్తులు సంభవ్ అవార్డులకు దరఖాస్తు చేసుకున్నారు . ఈ ఏడాది సంభవ్ అవార్డులలో పాత్ బ్రేకింగ్ వ్యాపార ఆలోచనలను గుర్తించడానికి 15 విభిన్న కేటగిరీలు ఉంటాయి . ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా కన్స్యూమర్ బిజినెస్ కంట్రీ మేనేజర్ మనీష్ తివారీ మాట్లాడుతూ , " చిన్న వ్యాపారాల కోసం సరికొత్త ఆవిష్కరణలు చేయడానికి మేం కట్టుబడి ఉన్నాం . అందుకోసం చిన్న స్థానిక దుకాణాలు , కిరాణా దుకాణాలను డిజిటల్ ఎనేబుల్ చేస్తాం .. 2022 అమెజాన్ సంభవ్ సదస్సులో విధాన నిర్ణేతలు , ప్రముఖ కార్పొరేట్ నాయకులు , విజయవంతమైన ఆధునిక పారిశ్రామికవేత్తలు , యువ వర్ధమాన వ్యాపార యజమానులు , అమెజాన్ నాయకులను ఒక చోటకు తీసుకువస్తున్నందుకు మేం సంతోషిస్తున్నాము . దాదాపు కోటి చిన్న వ్యాపారాలను డిజిటలైజ్ చేయడం , 10 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను ఎనేబుల్ చేయడం , అని చెప్పారు .

## బాత్ వేర్ సోల్యుషన్ రంగాలలో ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ పెట్టుబడులు

విజయవాడ,ప్రజాపాలన మార్చి 31, : దేశంలో అతిపెద్ద లగ్జరీ సర్ఫేసెస్ మరియు బాత్‌వేర్ సొల్యూషన్స్ బ్రాండ్‌లలో ఒకటైన ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ (ఎజిఎల్), ఈక్విటీ షేర్ల హక్కుల సమస్య కోసం వరకు సమీకరించడానికి డ్రాఫ్ట్ పేపర్‌లను (డ్రాఫ్ట్ లెటర్ ఆఫ్ ఆఫర్) దాఖలు చేసింది. 500 కోట్లు ). జివిటి టైల్స్, శానిటరీవేర్ మరియు ఎస్పి ఫ్లోరింగ్ విభాగాలు వంటి వాల్యూ యాడెడ్ లగ్జరీ సర్ఫేస్‌లు బాత్‌వేర్ విభాగాలలో కంపెనీ మెగా ఎక్స్‌పాన్షన్‌ప్లాన్‌ను రూపొందించింది, దీని ద్వారా గుజరాత్‌లోని మోర్బిలో కొత్త అత్యాధునిక తయారీ సౌకర్యాలను ఏర్పాటు చేసింది. కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద డిస్‌ప్లే సెంటర్‌లలో ఒకదానిని కూడా ఏర్పాటు చేస్తోంది. గ్రూప్ యొక్క మొత్తం ఉత్పత్తి శ్రేణిని ఒకే రూఫ్ కింద ప్రదర్శించడానికి గుజరాత్‌లోని మోర్బిలో 1.5 లక్షల చ.అ. కొత్త తయారీ కేంద్రాలు ఏప్రిల్ 2023లో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. అభివృద్ధిపై వ్యాఖ్యానిస్తూ, ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమలేష్ పటేల్ మాట్లాడుతూ, "ఇటీవలి సంవత్సరాలలో భారతీయ పరిశ్రమ డబుల్ నుండి గణనీయమైన మార్పును సాధిస్తోంది. వాల్యూ యాడెడ్ లార్జ్ ఫార్మాట్ జివిటి టైల్స్ మరియు స్లాబ్‌లకు టైల్స్ ఛార్జ్ చేయండి. అయినప్పటికీ, డబుల్ ఛార్జ్ టైల్స్ ఇప్పటికీ మొత్తం డిమాండ్‌లో ప్రధాన వాటాను కలిగి ఉన్నాయి మరియు మార్కెట్ అంతటా బాగా చొచ్చుకుపోతున్నాయి, అయితే, కొత్త సాంకేతికతలతో, గ్లేజింగ్ %ડ% డిజిటల్ ప్రింటింగ్ ద్వారా వినూత్న డిజైన్‌లను తయారు చేయడానికి జివిటి మరియు పిజివిపిఇమధ్యస్థం నుండి దీర్ఘకాలిక వరకు అధిక రేటుతో వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.శానిటరీవేర్, చైనా తర్వాత భారతదేశం 2 అతిపెద్ద తయారీదారు మరియు వివిధ సూక్ష్మ మరియు స్థూల కారకాలు మరియు విధాన కార్యక్రమాల ద్వారా అపారమైన అవకాశాలతో ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో ఒకటి. ఇతర హార్డ్ ఫ్లోల కంటే దాని విభిన్న ప్రయోజనాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా వేగవంతమైన హార్డ్ ఫ్లోరింగ్ ఉత్పత్తిగా కూడా అభివృద్ధి చెందుతోంది ఇన్‌స్టాలేషన్ సౌలభ్యం, హీట్ %ડ% వాటర్ రెసిస్టెంట్ లక్షణాలు మొదలైన వాటితో సహా రింగ్ ఉత్పత్తులు. ప్రస్తుతం,జివిటి టైల్స్ మరియు శానిటరీవేర్‌లలో ఎజిఎల్ స్వంత తయారీతో పాటు మూడవ పక్షం తయారీ ద్వారా ఉనికిని కలిగి ఉంది. ఈ విభాగాలలో మెగా విస్తరణ ప్రణాళిక మరియు వివిధ వ్యూహాత్మక కార్యక్రమాలకు ఆజ్యం పోసేందుకు, హక్కుల ఇష్యూ ద్వారా 500 కోట్ల రుపాయలువరకు ఈక్విటీ షేర్ల జారీకి బోర్డు ఆమోదం తెలిపింది. పైన పేర్కొన్న విధంగా ప్రతిపాదిత ప్లాన్‌ల వాణిజ్యీకరణతో, ఎజిఎల్ ఇంటిగ్రేటెడ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చని భావిస్తున్నారు. లగ్జరీ సర్ఫేస్‌లు మరియు బాత్‌వేర్ సొల్యూషన్స్ బ్రాండ్ మరియు మధ్యకాలానికి సమీపంలో గ్రూప్ మార్జిన్ ప్రొఫైల్‌ను పెంచిందన్నారు.

## జగన్ సర్కారుపై ముస్లిం సోదరుల సమరభేరీ



కందుకూరు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్సీపీ సర్కారు ముస్లిం సోదరులపై చూపుతున్న వివక్షతకు నిరసనగా నెల్లూరులో నిర్వహిస్తున్న సమరభేరీ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇరవై కార్లలో దాదాపు రెండువందల మంది కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరిగింది. కందుకూరు నియోజకవర్గ ముస్లిం, మైనార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్న ఈ ర్యాలీని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు మాజీ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాంలు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం, మైనారిటీ సోదరుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ సర్కారు వివక్ష చూపుతుందని, ఎల్లవేళలా ముస్లిం, మైనారిటీ సోదరులకు ఉన్నతమైన స్థానం కల్పించింది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని, నాడు తమ ప్రభుత్వం వీరికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వగా నేటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం శీతకన్ను వేసిందని తెలిపారు. కందుకూరు మాజీ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ నాటినుండి నేటివరకు ముస్లిం, మైనారిటీలకు చట్టసభల్లో మిక్కిలి ప్రాధాన్యత ఇచ్చింది కేవలం టీడీపీ ప్రభుత్వమేనని వీరికి టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

## న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.75 కోట్లు..

**సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



నరసరావుపేట.మార్చి 31.(ప్రజాపాలన ప్రతినిధి) :న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.75 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో నరసరావుపేట లోని కోర్టు ముందు న్యాయవాదులు.. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున లాయర్లకు స్టైఫండ్ ఇచ్చే వైఎస్సార్ లా నేస్తం పథకాన్ని తీసుకొచ్చిన గౌరవ సీఎం గారికి ధన్యవాదాలు తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు ఆర్థికంగా భరోసా ఇచ్చిన మొట్టమొదటి సీఎం జగన్ కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది ప్రప్రథమం అన్నారు. న్యాయవాదులకు సంక్షేమం గురించి ఆలోచించిన వ్యక్తి జగన్ అని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న సీఎం .. లాయర్లకు శుభవార్త చెప్పారు. ప్రతి నెలా వారికి రూ.5000వేల స్టైఫండ్ ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లాయర్లకు స్టైఫండ్ ఇచ్చే ఈ పథకానికి వైఎస్సార్ లా నేస్తంగా పేరు పెట్టారు. జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3వ తేదీన ఈ పథకం ప్రారంభం కానుంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టనున్నారు. ఈ పథకానికి సంబంధించి కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ లాయర్లు వృత్తిలో స్థిరపడే వరకు.. దాదాపు మూడేళ్ల పాటు.. నెలకు రూ.5000 ప్రభుత్వం ఆర్థిక సాయంగా అందిస్తున్నరని అన్నారు.

## పల్నాడు జిల్లా నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను పరిశీలించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.మార్చి 31.(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రంగా ఏప్రిల్ 4వ తేదీన నరసరావుపేట నుంచి పరిపాలన ప్రారంభం కానున్న తరుణంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . లింగంగుంట్ల ఎన్ఎస్పీ కాలనీలో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాలను పరిశీలించారు. 4వ తేదీ సీఎం వర్చువల్ గా కార్యాలయాలను ప్రారంభించనున్న తరుణంలో.. పనుల పురోగతిపై ఆరా తీశారు.3వ తారీకు ఉదయానికి పనులు అన్నీ పూర్తి చేసుకొని.. 4వ తేదీన జరిగే కార్యక్రమాల గురించి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. 1500 మంది ప్రజానీకం కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పల్నాడు ప్రాంత చరిత్రను తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.లి అనంతరం ఏప్రిల్ 6న ముఖ్యమంత్రి నరసరావుపేట పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి విజయ భాస్కర్ రావు , ఆర్ డి ఓ శేషి రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలని సీపీఎం, సీపీఐ పార్టీ డిమాండ్



నందిగామ మార్చి 31 ప్రజా పాలన ప్రతినిధి పెంచిన విద్యుత్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించా లని సిపిఐ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యు లు చనుమోలు సైదులు సిపియం. జిల్లా సెక్రటేరియ ట్ సభ్యులు కోట కళ్యాణ్, సిపిఐ నియోజకవర్గ కా ర్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై 4,300 కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ ఛా ర్జీల భారం మోపడాన్ని సి.పి.యం సీపీఐ పార్టీ తీవ్రం గా ఖండిస్తుంది. నిరుపేదలతో సహా గృహ వినియో గదారులపై ఛార్జీలు విపరీతంగా పెంచడం దారుణం. ఇప్పుడు నెలకు 30యూనిట్లు వాడే వినియోగదారు ఇంధన చార్జీగా రూ. 43.50 పైసలు చెల్లిస్తుంటే ఇకపై రూ. 57 చెల్లించాలి. కాబట్టి నిరుపేదలపై 31శాతానికి పైగా అదనపు భారం పడిరదన్నమాట. అదే 75యూనిట్లు వాడే వారు ఇప్పుడు 137.50 చెల్లిస్తుంటే.ఇక పై రూ. 192కట్టాలి. అంటే వారికి పెంపుదల 40శా తం. నెలకు 400 యూనిట్లు వాడేవారు ప్రస్తుతం రూ. 2,345 చెల్లిస్తుంటే ఇకపై రూ.2548 మాత్రమే కట్టాలి. అంటే వారికి పెరుగుదల ఒక్క శాతం కూడా లేదు. ఆపై వాడేవారికి ఇంకా తక్కువ. క్రాస్ సబ్సిడీ విధానం వద్దంటున్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇలా అమలు చేయడం అమానుషం. నిరుపేదల నుండి భారీ మొత్తాలను వసూలు చేసే ఈ టారిఫ్ వి ధా నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని. సి.పి.యం. సీపీఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. 300 యూనిట్లు లోప ల వినియోగించే వారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించినం దు న వారందరికీ పాత చార్జీలనే వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ మండల కార్య దర్శి కె.గోపాల్, సీపీఎం మండల నాయకులు సయ్య ద్ కాసిం, గోపీనాయక్,వి.ఏసోబు , వెంకటేశ్వరరావు, దామోదర్, సిపిఐ నాయకులు కట్టా చామంతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకం జరగాలి: కన్యాపూరి



కావలి మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి :అల్లూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత మరియు వైద్య సిబ్బంది కొరతపై అనేకమార్లు జిల్లా కలెక్టర్ ని, డి సి హెచ్ ఎస్ ని మరియు ప్రజాప్రతినిధులను, కలిసి అనేకమార్లు వినతి పత్రాలు అందజేసిన సమస్యలు చూపిన నిర్లక్ష్య ధోరణి లో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఉన్నారని వెంటనే వైద్య సిబ్బంది నియామకాలు జరగాలని బిజెపి మండల కన్వీనర్ కన్యాపురి శ్రీనివాసులు తెలిపారు. ప్రజాసంక్షేమాన్ని ప్రజారోగ్యాన్ని గాలికి వదిలి నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయి సమస్యపై ఎటువంటి పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష గురువారం మండల కేంద్రాల్లో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమస్యలపై స్పందించి కళ్ళు తెరిచి వైద్య మరియు వైద్య సిబ్బంది నియామకం త్వరితగతిన యుద్ధప్రాతిపదికన నియమించాలని లేనిపక్షంలో భారతీయ జనతాపార్టీ ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో ముందుకు తీసుకెళ్తుందని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జనసేన మద్దతు తెలియజేయడం చాలా హర్షనీయమని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై జనసేన భారతీయ జనతా పార్టీ ఉమ్మడిగా పోరాటం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు యశ్వంత్ సింగ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దర్శి వాసు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడా మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు నవీన్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కత్తుల కిరణ్ కిసాన్మోర్చా మండల అధ్యక్షులు కూనపు రెడ్డి సత్యం కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పి మధు రెడ్డి, కార్యదర్శి మల్లికార్జున సింగ్, మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మరియు కార్యదర్శిలు, మండల కమిటీ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటించిన చైర్ పర్సన్



నరసాపురం, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్ తో కలిసి గురువారం పట్టణంలోని 14 మరియు 2 వ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా 2 వ వార్డు శ్రీహరిపేటలోని ప్రధాన రక్షిత మంచినీటి సరఫరా విభాగాన్ని చైర్ పర్సన్ పరిశీలించారు. మంచినీటి చెరువు ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించే పనిని ఆలం, క్లోరినేషన్ పనులను సిబ్బంది యొక్క హాజరు పట్టీలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాపై సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో.వార్డు ఇంచార్జ్ మోకా అశ్వినితేజరాజు, మునిసిపల్ ఆర్ ఓ శిరిగినీడి శివాజీ, ఏఈ సునీల్, భాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహేతర సంబందంతో ఒకరు బలి

గిద్దలూరు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. వివాహేతర సంబంధాలు నేటి కాలంలో ఒక ఫ్యాషనుగా మారిపోయాయి. పెద్దలు కుదిర్చిన వివాహాన్ని చేసుకుని చక్కగా సంసారం చేసుకోకుండా కొంతమంది క్షణికమైన సుఖాల కోసం వెంపర్లాడుతూ తమ నిండయిన జీవితాలను చేజేతులా సర్వనాశనం చేసుకుంటున్నారు. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడి దీనమైన స్థితిలోకి వెళ్తున్నాయి. పడుతున్నాయి. కొన్ని సంఘటనలు అయితే ఎకాఎకిన ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఈ అక్రమ సంబంధాలు ఏదో ఒక సమయంలో నేరాలకు దారితీస్తున్నాయి. వీటితో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారే కాకుండా వారితో ఉండేవారు కూడా ఈ ఘటనల్లో చిక్కుకుని తమ నిండైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తాజాగా మనస్పర్థలతో భర్తకు దూరంగా ఉంటున్న ఓ మహిళ జీవనోపాధి కోసం ఓచోట ఉద్యోగంలో చేరి యజమానికి దగ్గరైంది. ఈ వ్యవహారం అతడి ఇంట్లో చిచ్చు రేగడంతో మహిళ ప్రాణం కోల్పోవలసి వచ్చింది. ఇక వివరాల్లోకి వెళ్తే ప్రకాశంజిల్లా గిద్దలూరు పట్టణానికి చెందిన షేక్ మున్నీసాకు కలసపాడు మండలం రామాపురంకు చెందిన మదార్ వలితో తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. తరువాత వీరికి ఒక మగబిడ్డ పుట్టి చనిపోయాడు. దీంతో అప్పటినుంచి మున్నీసా, మదార్ వలిలకు సంతానం కలుగలేదు. దీంతో వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. అయితే ఈ సమయంలో మున్నీషా కడపజిల్లా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ సూపర్ మార్కెట్లో షుమారు ఆరునెలల క్రితం పనిలో చేరింది. అదే సమయంలో ఇదే ప్రాంతంలో చికెన్ షాపు నడుపుతున్న మహబూబ్ హుస్సేనుతో మున్నీసాకు పరిచయం ఏర్పడింది. మహబూబ్ హుస్సేను, మున్నీసా పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. పోరుమామిళ్లలోనే ప్రియుడు మహబూబ్ హుస్సేనుతో మున్నీసా కాపురం పెట్టింది. తరచూ వీరిద్దరూ శారీరకంగా కలుస్తుండటంతో మున్నీసా గర్భవతి అయిందని ఇటీవల తెలిసింది. దీంతో మున్నీసా గర్భం దాల్చడం పాటు తమ కుటుంబంలో చిచ్చుపెట్టిందని కోపంతో ఊగిపోయిన మహబూబ్ హుస్సేను బంధువులు ఆమెపై మూకుమ్మడిగా దాడికి యత్నించారు. అయితే ఈనెల ఇరవై ఎనిమిదవ తేదీ రాత్రి సమయంలో గిద్దలూరులో ఉన్న మున్నీసాని ఆమె పనిచేసే సూపర్ మార్కెట్టు యజమాని ఆదాం, బి.కోడూరుకి చెందిన పోలీసు కానిస్టేబుల్ జిలాని, కలసపాడు పోలీసు కానిస్టేబుల్ సయ్యద్, గురుప్రసాద్ మరికొందరు కలిసి మున్నీసాను కారులో ఎక్కించుకుని పోరుమామిళ్లకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వీరితో పాటు మరికొంతమంది కలిసి మున్నీసాపై దాడిచేసి విచక్షణారహితంగా కొట్టడం జరిగింది. మున్నీసాపై ఇష్టమొచ్చినట్లు దాడి చేయడంతో ఆ దెబ్బలు తాళలేక మున్నీసా అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. తదుపరి మున్నీసాను ఆమె బంధువులు ఆస్పత్రిలో చేర్చగా అప్పటికే మున్నీసా మృతి చెందినట్లు డాక్టర్లు తేల్చి చెప్పారు. దీంతో మున్నీసా కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన బీ. కోడూరు పోలీసులు ఇదే పోలీసు స్టేషన్లో పనిచేసే ఇద్దరు కానిస్టేబుళ్లతో పాటు సూపర్ మార్కెట్టు యజమాని ఆదాం, ఓ ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగితో పాటు మరో పదిమందిపై కేసు నమోదు చేశారు. అలాగే ఈ ఘటనతో సంబంధమున్న మొత్తం పదకొండు మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## సాగునీటి ఏర్పాట్లపై ఎమ్మెల్యే గ్రంధి సమీక్ష



భీమవరం, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గంలో దాళ్వా సాగుకు సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన మాట్లాడుతూ వరి సాగు పొట్ట దశలో ఉన్నందున సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి పంట పొలాన్ని పర్యవేక్షించాలని ఎక్కడైనా సాగునీటికి ఇబ్బందులు ఎదురైనా రైతులు ఇతర సమస్యలను ఎదుర్కొంటున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. దాళ్వా సాగును కాపాడుకోవడమే లక్ష్యంగా సాగు పూర్తయ్యేవరకూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా 40 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతుందని ప్రస్తుతానికి సాగునీటి ఇబ్బందులు లేవని వచ్చే నెలలో పంట కాలువలు కట్టిన తర్వాత కూడా సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. అయితే శివారు పంట పొలాలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందుతుందా లేదా అనే దానిపై అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించి రైతులతో మాట్లాడాలని అన్నారు. నియోజకవర్గంలో భీమవరం, వీరవాసరం మండలాలతోపాటు పట్టణ శివారులో కూడా సాగు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ఏడి పి.ఉషా రాజకుమారి, ఏవో నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పరసా రామకృష్ణ కు నివాళి



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మార్చి31: పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామం లో టీడీపీ నాయకులు పరసా రామకృష్ణ అకాలమరణానికి చింతుస్తూ వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా, పమిడిముక్కల మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాస రావు వారితో పాటు సీనియర్ నాయకులు,నియోజకవర్గం నాయకులు,మండల, గ్రామా నాయకులు పాల్గొన్నారు..

## పామర్రు గ్రామపంచాయతీలో ఏం జరుగుతుంది

## అధికారుల నిర్లక్ష్యమా లేక మరి ఇంకేదైనా?

పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 31:ఒక పక్క గవర్నమెంట్ వారు ఎంత మొత్తుకున్నా ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు తమ యొక్క విధులను వేరే వాళ్లు నిర్వహించకూడదని ఎంత మొత్తుకుంటున్నా పట్టించుకోని షాడో మనుషులు?అలాంటిదే పామర్రు పంచాయతీలో వెలుగు చూసింది. పేరుకే సర్పంచ్ కానీ ఈమె చేయాల్సిన పనులన్నీ సర్పంచ్ తనయుడు షాడో సర్పంచ్ విధులు నిర్వహిస్తున్నాడు, పంచాయితీ పారిశుధ్య కార్మికులను షాడో సర్పంచ్ అన్నీ తానే అని నేను చెప్పినట్టు చేయాలి అని చెప్పినట్టు నడుచుకోవాలి అని చెప్పి సిబ్బంది ని షాడో సర్పంచ్ వారి విధులకు భంగం కలిగిస్తున్నారు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మమ్మల్ని పట్టించుకునే నాధుడు లేడు అంటూ పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు.

# లారీని ఢీ కొట్టిన కారు.. ఒకరు మృతి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి31: గన్నవరం విమానాశ్రయం గుమ్మడి నాగేంద్ర స్వామి దేవాలయం ఎదుట జాతీయరహదారి పై ఆగి ఉన్న లారీ ను ఢీకొన్న కారు ఒక మహిళ మృతి ముగ్గురికి గాయాలు కారులో నలుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం వీరు ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు విజయవాడ హాస్పిటల్ లో చెకప్ కు వెళ్లి వస్తుండగా ప్రమాదం సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

## విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన మానుకోవాలి



గోకవరం (ప్రజా పాలన ప్రతినిధి) మార్చి 31 :సామాన్యులపై పెను భారం పడే కరెంట్ బిల్లు లు పెంచే ఆలోచన విరమించుకోవాలని గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్ వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం మండలంలోని కృష్ణుని పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసమర్ధుడిని ముఖ్యమంత్రి గా ఎన్నుకున్న పాపానికి, రాష్ట్ర ప్రజలు భారీ మూల్యాన్ని చెల్లించుకు%శీ%టున్నారని, అన్నారు. రాష్ట్రంలో అస్త,వ్యస్థ పాలన తో ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో కురుకుపోయారన్నారు. ఇప్పటికే ఆర్థిక భారంతో అవస్థల పాలవుతున్న ప్రజలపై కరెంటు చార్జీలు పెంచి, మరింత భారం పెంచొద్దని ప్రభుత్వాన్ని శివప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అనన్య హాస్పటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోండి: డా.సింగరాజు సాయికృష్ణ

నరసరావుపేట.మార్చి 31.(ప్రజాపాలన ప్రతినిధి) :ఏప్రియల్ 3వ తేదీన అనగా ఆదివారం నాడు స్థానిక రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనన్య హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అనన్య హాస్పటల్స్ అధినేత డా.సింగరాజు సాయికృష్ణ తెలిపారు.ఈ వైద్య శిబిరాన్ని సంతగుడిపాడు జెడ్ పి స్కూల్ హెడ్ మాస్టర్ జ్యోతిర్మయి ప్రారంభిస్తారని ఉదయం 8గంటలకు ప్రారంభమైన వైద్యశిబిరం మధ్యాహ్నం 1గంటవరకు కొనసాగుతుందని ఈ వైద్య శిబిరంలో అనన్య హాస్పటల్స్ వైద్యురాలు సింగరాజు విద్య కూడా తమతో పాటు వైద్య సేవలందిస్తారని బిపి,షుగరు,గ్యాస్ ట్రబుల్,థైరాయిడ్ మరియు సాధారణ జబ్బుల వైద్య సేవలతోపాటు నెమ్ము,ఊపిరితిత్తులు మరియు ఆయాసం,గురక,ఉబ్బసం తదితర జబ్బులకు ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు,సంబంధిత రక్త పరీక్షలు నిర్వహించి ఆయా రోగులకు ఉచిత మందులను అందజేయనున్నట్లు ఈ అవకాశాన్ని సంతగుడిపాడు మరియు పరిసర ప్రాంత గ్రామాలవారు సద్వినియోగపరచుకోవాలని డా.సింగరాజు సాయికృష్ణ తెలిపారు.

# జగన్ పాలనలో కరెంటు కోతలు: టిడిపి నాయకులు



నరసరావుపేట. మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావు పేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము), తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన బాబు, నరసరావుపేట పార్లమెంట్ టిడిపి మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, పార్లమెంట్ కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిలు సరోజినీ, ఆరుమాళ్ల సుజాత, పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు చల్లా అనుపకల, నరసరావుపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మోండితోక రామారావు, రొంపిచెర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెన్న బాలాకోటి రెడ్డి, నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా నల్లపాటి రాము మాట్లాడుతూ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సౌర, పవర్ విద్యుత్ పీపీఏల రద్దు చేయడంతో ప్రజల పై రూ. 2,542 కోట్ల భారం పడిందని, రెండున్నరేళ్లలోనే రూ . 37,872 కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారని, విద్యుత్ చార్జీలు పెంచి రూ. 11,611 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పుల ద్వారా రూ . 26,261 కోట్లు భారం మోపారన్నారు. జగన్ ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీల పెంచనని హామీ ఇచ్చి, ఇప్పటికి 6 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. టిడిపి హయాంలో పేద ప్రజల పై ఎటువంటి భారం మోపలేదని, పవర్ ప్రాజెక్ట్, విండ్ పవర్, పీపీఏల రద్దు చేయటం తో జగన్ కి, తన ప్రభుత్వానికి విద్యుత్ పై అవగాహన లేకపోవడమే కారణమన్నారు. 2014 నుంచి 2019 వరకు లేని విద్యుత్ కోతలు ఇప్పుడు ఎందుకొచ్చాయని, ప్రజలకు రూపాయి ఇచ్చి 10 రూపాయలు వసూలు చేస్తున్నారని, ఈ రోజు గ్రామాల్లో కరెంటు వస్తే ఆశ్చర్య పోవాల్సివస్తుందని, చంద్రబాబు ముందు చూపుతోనే పీపీఏ ల ఒప్పందం చేసుకున్నారని, ముఖ్యమంత్రి జగన్ సైకో చేష్టలతో రాష్ట్రాన్నీ భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. అంబానీ, ఆధాని ఇద్దరితో సీఎం ఒప్పందం చేసుకుని ఆంధ్రప్రదేశ్ ని అప్పుల పాలు చేసి ప్రజల పై మోయ లేని భారం మోపారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని సర్వ నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాలకు డా.చదలవాడ పరామర్శ



నరసరావుపేట. మార్చి 31.(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట మండలంలో పాలపాడు గ్రామంలో గురువారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డా.చదలవాడ అరవింద బాబు పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు స్వాగతం పలికారు.ఆ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే విధంగా పట్టణంలో బరంపేటలో అనారోగ్యంతో మృతి చెందిన టివి9 ప్రసాద్ అల్లుడు అనీల్ పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అల్లుడు మృతితో బాధపడుతున్న టివి9 ప్రసాద్ ను ఓదార్చారు.వినుకొండ నియోజకవర్గంలో శావల్యాపురం మండలం గంటావారిపాలెం గ్రామంలో నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామ టీడీపీ నాయకులు ఆలపాటి శ్రీను అన్న కుమార్తె మృతి చెందారనే విషయం తెలుసుకుని ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# ఎన్.వి.ఆర్ దాస్ కు ఎమ్మెల్యే గ్రంధి నివాళులు



భీమవరం మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణ వైసిపి అధ్యక్షులు, జాతీయ క్రీడాకారుడు ఎన్.వి.ఆర్ దాస్ మరణం తనను కలచివేసిందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం ఆయన ఎన్.వి.ఆర్ దాస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాస్ తనకు చిన్నప్పటి నుంచి తెలుసునని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో ఉండాలనే తపనతో ఉండేవారని అన్నారు. ముఖ్యంగా ఆయనకు కబడ్డీ అంటే చాలా ఇష్టమని ఎంతో మంది క్రీడాకారులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లిన ఘనత దాస్ కే దక్కుతుందని ఆయన అన్నారు. రాజకీయ పరంగా కూడా వివాద రహితుడిగా అందరికీ తలలో నాలుకలా వ్యవహరించేవారని ఆయన పేర్కొన్నారు. దాస్ ఇక లేరని అంటే గుండె బరువవుతుందని వైసీపీకి అనేక సేవలందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ సందర్భంగా దాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని శాసనసభ్యులు తెలిపారు.

## పలువురికి ఎమ్మెల్యే ముదునూరి పరామర్శ



నరసాపురం, మార్చి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మరణించిన నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన పెంటపాటి బావినీడు, కట్టా లక్ష్మీకాంతం కుటుంబ సభ్యులను, పట్టణంలోని 14 వ వార్డుకి చెందిన కొల్లు అన్నపూర్ణ కుటుంబ సభ్యులను శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు గురువారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నేతలు బర్రి శంకర్, చాగంటి సత్యనారాయణ, దొంగ మురళీకృష్ణ, భూసారపు జయప్రకాష్, పప్పుల రామారావు, చాగంటి మూర్తినాయుడు, కడలి రాంబాబు, అంద్రాజు చల్లారావు, వెన్నా మురళి, పెమ్మాడి సుధాకర్, కవురు నాగరాజు, మోకా నాగరాజు, నాగూర్, భాషాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ తరువాతే విద్యుత్ చార్జీలు పెంపు:

## యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ



నరసరావుపేట.మార్చి 31.(ప్రజాపాలన ప్రతినిధి) :నేటి నుండి అమల్లోకి రానున్న నూతన విద్యుత్ చార్జీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు ప్రకటన విడుదల చేసిన విషయం తెల్సిందే. ఐతే విద్యుత్ వాడకం దారులు, ప్రజలు ఇక్కడ ఒక్క అంశాన్ని గుర్తు పెట్టుకోవాలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యుత్ వాడకం దారులకు నిరంతరం సరఫరా చేస్తున్నారు మరీ ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ వాడకం దారులకు పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వడంజరుగుతుంది. డిస్కామ్స్ ప్రస్తుతం నష్టాల్లో ఉన్న వి వారి వారి ఎ. ఎ. ఆర్. ల లో తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం పత్రికల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల కి సమాచారం అందించారు. ఈ అంశంపై ప్రజలని తప్పుద్రోవ పట్టించడానికి సమాజంలో కొందరు ఉన్నారు. ఈ అంశంపై మా యన్. జి. ఓ కూడా కొన్ని అంశాలు ప్రజల్లోకి తీసుకుపోవాలి అనే ఉద్దేశ్యంతో ముందుకు రావడం జరిగింది. మరొక ముఖ్యవిషయం విద్యుత్ వాడకము దారుల్లో వాడకంపై నియంత్రణ ఉండాలి,భారత ప్రభుత్వం మినిస్టరీ ఆఫ్ పవర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు విద్యుత్ పొదుపు వారోత్సవాలు కూడా నిర్వహించారు, ఈ అంశంపై యన్. జి. ఓ సంస్థలను కూడా భాగస్వామ్యం చేసారు. మా యన్. జి. ఓ తరుపున ప్రజలకు విజ్ఞప్తి మీరు విద్యుత్ చార్జీల పెంపు అనేది, పెంపుగా భావించకండి మనకి సకాలం లో నిరంతరం విద్యుత్ సరఫరా చేసే ప్రభుత్వం పై మీకు అపోహలు వద్దు ముఖ్యంగా సెంట్రల్ పవర్ డీస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ మరియూ యమ్. డి పద్మ జనార్దన్ రెడ్డి గారు విద్యుత్ వాడకం దారులకు మెరుగైన సేవలు అందించడానికి వారి ఉద్యోగుల కు నిరంతరం సూచనలు చేస్తున్నారు, విద్యుత్ చార్జీల పెంపు అనేది వినియోగదారుడు చెల్లింపు చేసే విధానం లో పెంచడం జరిగింది అని గుర్తించాలి. ప్రజాభిప్రాయ సేకరణ లో మా యన్. జి. ఓ కూడా పాల్గొని సూచనలు చేశాము అని తెలిపారు.

## విద్యార్థులకు స్కాలర్ షిప్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి31: మార్కెట్ సెంటర్ వద్ద గల ఘంటసాల నాగభూషణం అన్నదాన సత్రం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కాలర్ షిప్ నగదును పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, దేవదాయ శాఖ అధికారి షణ్ముఖ నటరాజన్ విద్యార్థులకు పంపిణీ చేశారు. పేద వైశ్య విద్యార్థులు 54 మందికి దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్రం కమిటీ ద్వారా పంపిణీ చేసినట్లు ఈవో నటరాజన్ తెలిపారు. మహానుభావులు మంచి ఆశయంతో నెలకొల్పిన ధార్మిక సంస్థలు వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను సూచించారు. ఈ కార్యక్రమంలో సత్రం కమిటీ చైర్మన్ వాణిశ్రీ, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ దుడ్డు చిన్నా, దేవదాయ శాఖ తనిఖీ అధికారి సుధాకర్, పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు ఎంవి నారాయణ రెడ్డి, మండలి హనుమంతరావు, పట్టణ వైశ్య ప్రముఖులు జిల్లా రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళలని చెప్పుతో కొట్టిన నిందితులకు గొడుగుపడుతున్న ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ




ఒంగోలు మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. ప్రకాశంజిల్లా ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతను దూషణ కేసులో వైఎస్సార్సీపీ నేత సుబ్బారావు గుప్తాను జైలుకు పంపిన ఎస్సీ ఎస్టీ డీఎస్పీ దళిత మహిళల్ని చెప్పుతో కొట్టిన దేశం అగ్రకుల నిందితులను ఎందుకు అరెస్టు చేయరని, అధికార వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ కేసులో అరెస్టు లా? దళిత మహిళలని చెప్పుతో కొట్టిన నిందితులకు గొడుగు పడుతున్నారని ఎస్సీ ఎస్టీ డీఎస్పీ ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ కార్యాలయం ముందు దళిత హక్కుల పరిరక్షణ కమిటీ నేత నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసులో వెంటాడి హైదరాబాదులో ఉన్న గుప్తాను అరెస్టు చేసిన ఎస్సీ, ఎస్టీ ఇంచార్జి ఏ వి రమణ అద్దంకి నియోజకవర్గపరిధిలోని మేదరమెట్లలో దళిత మహిళలను చెప్పుతో కొట్టిన తెలుగుదేశం పార్టీకి చెందిన నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని నీలం నాగేంద్రం నిరసన ప్రశ్నించారు. గురువారం ఒంగోలులోని హెచ్ సీ ఎం కాలేజీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి చర్చి సెంటర్, కలెక్టరేట్ మీదుగా దళితుల నిరసన ర్యాలీ ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ కార్యాలయం ఉన్న ఒన్టౌన్ పోలీసు స్టేషను వరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ డీఎస్పి కార్యాలయం ముందు జరిగిన ఎస్సీ ఎస్టీ కేసులో ఎస్సీ ఎస్టీ డిఎస్పి కుల వివక్షపై దళిత నేత నీలం నాగేంద్రరావు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పోలీసు వైఖరిపై నిప్పులు చెరిగారు. జే.పంగులూరు మండలం చిన్న మల్లవరం గ్రామానికి చెందిన నూతలపాటి రెబెకాతో పాటు మరో ముప్పైమంది మేదరమెట్లలో పోకూరి రమాదేవి, వాసు పొలంలో శనగ కూలి పనికి వెళ్లారు. శనగ మిషన్ వద్ద సశనగలు కింద పడ్డాయని పొలం యజమానులైన పోకూరి రమాదేవి, వాసులు కూలికి వచ్చిన దళిత మహిళలను దూషిస్తూ దౌర్జన్యం చేశారు. ఆ శనగలు ఇంతకుముందే పొలంలో ఉన్నాయని, తమ పనివలన క్రింద పడలేదని దళిత మహిళా కూలీలు సమాధానం ఇచ్చారు. మా పనికి వచ్చి మాకే ఎదురు చెప్తారా అంటూ పోకూరి రమాదేవి నూతలపాటి రెబెకా, కంచర్ల ఆదెమ్మలను తన చెప్పుతో గుండెల మీద కొట్టింది విస్తర్ల రత్న కుమారి అనే మహిళపై చెప్పు చూపిస్తూ కొట్టబోగా ఆమె తప్పించుకున్నది. పక్కనే ఉన్న రమాదేవి భర్త వాసు మా పొలంలో పనికొచ్చే మాకే ఎదురు చెప్తారా అంటూ భార్యాభర్తలిద్దరూ చెప్పు చూపిస్తూ బెదిరిస్తూ వెళ్లారు. ఈ ఘటన మేదరమెట్ల పోలీసు స్టేషన్లో క్రైమ్ నెంబర్ 28/22 ఎస్సీ, ఎస్టీ కేసుగా నమోదు అయిందని, ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ ఈ కేసు విచారణను ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ ఇంచార్జి ఏ.వి.రమణకు అప్పగించారు. ఈ ఘటన మరుసటి రోజే సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ రమణ బాధితులు మహిళా కూలీలు అందరిని విచారించి స్టేట్మెంట్స్ రికార్డు చేసుకున్నారు. అయితే ఈ ఎస్సీ, ఎస్టీ కేసు కట్టవద్దని అద్దంకి వైసిపి పార్టీ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య మరియు బాచిన చెంచుగరటయ్య మేదరమెట్ల ఎస్సైపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ఫోన్ ద్వారా తమకు న్యాయం చేయాలని కోరిన దళిత మహిళ కూలీల పిలుపు మేరకు నీలం నాగేంద్రరావు హుటాహుటిన మేదరమెట్ల పోలీసు స్టేషను వద్దకు వెళ్లి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించారు కానీ ఈ కేసులో నిందితులను ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ ఇంతవరకు అరెస్టు చేయలేదు కానీ ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసులో హైదరాబాద్ వెళ్లి మరీ వెంటాడి సుబ్బారావు గుప్తాను అరెస్టు చేసి 41సీఆర్పీసి స్టేషను బెయిలు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా వైఎస్సార్సీపీ నాయకుల కనుసన్నల్లో గుప్తాకు బెయిల్ ఇవ్వకుండా ఇదే ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ గుప్తాను రమణ జైలుకు పంపించారు. మేయర్ కేసుకు ముందే జరిగిన దళిత మహిళలను చెప్పుతో కొట్టిన కేసులో అరెస్టు కాదు కదా కనీసం పోలీసు స్టేషనుకి కూడా పిలిపించలేదని నీలం అన్నారు మేదరమెట్ల తెలుగుదేశం అగ్రకుల నిందితులు వైఎస్సార్సీపీ వారి అభయంతో హాయిగా ఇంట్లోనే ఉన్నారన్నారని, వైఎస్సార్సీపీకి ఎగిరి, ఎగిరి ఓట్లేసిన దళిత మహిళలను తెలుగుదేశం పార్టీకి చెందిన నిందితులు చెప్పుతో కొడితే ఎస్సీ ఎస్టీ డీఎస్పీ ఇంతవరకు అరెస్టు చేయలేదని నీలం నాగేంద్ర తెలిపారు. ఎస్పీ మాలికా గార్గ్ ఎస్సీ,ఎస్టీ కేసులో అరెస్టులో అలసత్వం వహిస్తున్నారని, వైఎస్సార్సీపీ వారు ఫిర్యాదు చేసిన కేసుల్లో యుద్ధ ప్రాతిపదికన గుప్తా లాంటి వారిని అరెస్టు చేసి అధికార పార్టీ నేతలను పోలీసు అధికారులు ప్రసన్నం చేసుకుంటున్నారన్నారు. దళిత మహిళల మీద చెప్పుతో కొట్టిన ఇతర కులాల వేధింపులకు దళితులు ఆత్మహత్యకు పాల్పడిన బల్లికురవ, ఒంగోలు వన్టౌన్ లాంటి కేసుల్లో ముద్దాయిలను అరెస్టు చేయకుండా డీఎస్పీలు డ్రామాలాడుతున్నారని నీలం అన్నారు. మేయర్ గంగాడ సుజాత కేసులో గుప్తాను అరెస్టు చేసి జైలుకు పంపించినట్లే మిగతా ఎస్సీ, ఎస్టీ కేసుల్లో కూడా ముద్దాయిలను అరెస్టు చేసి జైలుకు పంపించాలని జిల్లా ఎస్పీని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కేసులో పోలీసులు కుల వివక్ష నశించాలని, వైఎస్సార్సీపీకి తొత్తులుగా మారిన డీఎస్పీలు డౌన్ డౌన్ అంటూ మహిళలు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి రమణయ్య, చీకటి ధనరాజ మాల మహాసేన కన్వీనర్ కంకణాల నాగరాజు, దళిత వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ గోసాల హనుమంతరావు, యానాది సేవా సంఘం కన్వీనర్ మేకల ఆదినారాయణ, మాదిగ సంక్షేమ సమితి కన్వీనర్ తోట కుమార్, దళిత మహాసభ కన్వీనర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఆర్ సుధాకరబాబుకి మంత్రివర్గంలో స్థానం..!

## నాడు తండ్రికి నేడు తనయుడికి విధేయుడిగా ప్రత్యేకమైన గుర్తింపు

ప్రకాశంజిల్లా మార్చి 31 ప్రజాపాలన ప్రతినిధి. అపారమైన నమ్మకం, వినయం కూడిన విధేయతకు మారుపేరుగా నిలిచిన సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజెఆర్ సుధాకరబాబుకు కొత్త మంత్రివర్గంలో స్థానం లభించనుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ప్రియాతి ప్రియమైన శిష్యుడిగా పేరొందడంతో పాటు ఆనాటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో పాటు పెద్దల పట్ల వినయం, విధేయతతో పాటు నమ్మకం కలిగిన నేతగా సుధాకరబాబుకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. దివంగత మహానేత వైఎస్సార్ తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా కూడా పేరొందారు. అంతేగాక జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు వైఎస్సార్సీపీ సీనియర్ నేత, టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిలకు ఎంతో నమ్మకస్తుడిగా ఉన్న సుధాకరబాబుకి కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడేళ్ళ తరువాత మరోసారి ఏర్పాటు చేయనున్న మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుత సంతనూతలపాడు ఎమ్మెల్యే తలతోటి జయ రత్న సుధాకరబాబు తాను విద్యార్థి జీవితం నుండి



కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమైన భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్. ఎస్. యూ. ఐ లో పనిచేసి విద్యార్థి దశలోనే రాజకీయాలను ఒంటబట్టించుకున్నారు. గుంటూరుజిల్లాలోని తన స్వగ్రామమైన తూబాడులోనే ప్రాథమిక విద్య పూర్తిచేసుకున్న సుధాకరబాబు ఇంటర్, డిగ్రీ నరసరావుపేట, తెనాలిలో పూర్తి చేశారు. అనంతరం పీజీ విద్య కొరకు ఒంగోలులోని నాగార్జున యూనివర్సిటీకి చెందిన పీజి సెంటర్లో ఎంబీఏ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. అనంతరం తనకు ఎంతో ఇష్టమైన రాజకీయాల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకమైన నేతగా వైఎస్ రాజశేఖరరెడ్డి మీద ఉన్న అపారమైన ప్రేమతో మహానగరమైన హైదరాబాద్ చేరుకుని గాంధీభవన్లో కాంగ్రెస్ నేతలతో పరిచయాలు విస్తృతంగా పెంచుకుంటూ అదేవిధంగా వైఎస్ రాజశేఖరరెడ్డి తోడల్లుడు, ప్రస్తుత టీటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దృష్టిని ఆకర్షించి రాజశేఖరరెడ్డికి దగ్గరయ్యారు. అనతికాలంలోనే తలలో నాలుకలా ఉంటూ కాంగ్రెసు పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ సుధాకరబాబు అందరికీ సుపరిచితుడిగా మారారు. దీంతో అప్పుడు ఉమ్మడి రాష్ట్రాలకు యువజన కాంగ్రెసు అధ్యక్షుడిగా రేసులో సుధాకరబాబు ముందంజలో నిలిచి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అండదండలతో అదే సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో ఆయన తెర వెనక సహాయంతో ఢిల్లీలో పెద్దలు ద్వారా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవిని చేపట్టాడు. ఆ పదవి కొరకు ఆనాటి మాజీ ముఖ్యమంత్రుల తనయులు పోటీపడేవారు అలాంటిది ఒక సామాన్య దళిత కుటుంబం నుంచి క్రియాశీలకంగా ఎదిగి ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాల్లో ఉన్న ముఖ్య నేతల దృష్టిని తనవైపు మలుచుకున్నాడు. అదే తడవుగా యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి ఆనాటి ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆమె తనయుడు రాహుల్ గాంధీలు సైతం మెచ్చుకునే విధంగా యువజన కాంగ్రెస్సుని తీర్చిదిద్ది మంచి పేరు ప్రఖ్యాతులు సంపాధించుకున్నాడు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ఉండి చనిపోయేవరకు యువజన కాంగ్రెస్సు అధ్యక్ష పదవిలోనే సుధాకరబాబు కొనసాగడం జరిగింది. ఆ తరువాత రాష్ట్ర విభజనతో రాజకీయాలలో వచ్చిన మార్పులతో కాంగ్రెసు పార్టీలో సుధాకరబాబు తటస్థమైన వైఖరిని అవలంబించాడు. అదే సమయంలో ఢిల్లీ పీఠాన్ని ఢీకొట్టి కాంగ్రెసు పార్టీతో తెగదెంపులు చేసుకుని జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీని స్థాపించి రాష్ట్రంలో నరికొత్త రాజకీయాలకు తెరతీశారు. దీనిలో భాగంగా అప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విస్తృతమైన పరిచయాలు కలిగి ఉన్న సుధాకరబాబు తనతో పాటు యువజన కాంగ్రెసులో ఉన్న ముఖ్యమైన నేతలందరినీ ఒకతాటిపైకి తీసుకుని వచ్చి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీలో చేరారు. అతి కొద్దికాలంలోనే 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రకాశంజిల్లా సంతనూతలపాడు నియోజకవర్గంలో సీటు తెచ్చుకుని పదివేలకు పైగా మెజారిటీతో గెలిచి జిల్లాలోని అందరి దృష్టిలో నిలిచాడు. ప్రకాశంజిల్లా వాస్తవ్యుడు కాకపోయిన వైఎస్సార్సీపీని ముందుకు నడిపించే బాధ్యతను తన భుజాలపై వేసుకుని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవంతంగా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గత మూడేళ్లుగా విశేషమైన కృషి చేసిన వాళ్లలో టీజేఆర్ సుధాకరబాబు ఒకరు. జిల్లాలోనే ఏ ఒక్క ఎమ్మెల్యే చేయని విధంగా పనిచేసి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుని అధిష్టానం పెద్దల యొక్క దృష్టిలో సుధాకరబాబు పడ్డారు. దీంతో పాటు జిల్లా రాజకీయాలను చక్రం తిప్పకలిగిన సీనియర్ వైఎస్సార్సీపీ నేత, జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అదేవిధంగా టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిలకు విధేయుడిగా సుధాకర బాబు ఉండటం ఆయనకు కలిసొచ్చిన ప్రధానంగా ఆయనకు ఇది ఒక వరంగా మారింది. అప్పటికీ, ఇప్పటికీ రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకుని నిరంతరం ఏ ఎమ్మెల్యే ప్రజల్లో లేకపోయినా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రతినిత్యం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడంతో పాటు స్వంత పార్టీ నాయకులకు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండటంలో ఎమ్మెల్యే సుధాకరబాబు తన మార్కు రాజకీయాన్ని నియోజకవర్గంలో వేసాడన్నది నిత్యసత్యంగా అందరికీ తెలిసింది. మరోవైపు వైఎస్సార్సీపీ అధిష్టానం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిఘా వర్గాల ద్వారా ఈ మధ్య కాలంలో జిల్లాలో ఎమ్మెల్యేల పనితీరుపై జరిపిన సర్వే ద్వారా తెలుసుకున్న అంశాలలో కూడా సుధాకరబాబు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కూడా ముందంజలో ఉన్నారనేది పార్టీ అధిష్టానం వద్దకు చేరవేసినట్లు అభిజ్ఞవర్గాల సమాచారం. అంతేకాకుండా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ప్రియమైన శిష్యుడిగా కూడా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడంతో పాటు ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమైన అనుచరుడిగా ఉండటం సుధాకరబాబుకి కలిసొచ్చే మరో ముఖ్యమైన అంశం. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని కొత్తగా చేపట్టబోయే మంత్రివర్గంలో సుధాకరబాబుకు స్థానం దక్కడం పక్కా అనేది అటు రాష్ట్రంతో పాటు ఇటు జిల్లాలో జోరుగా చర్చ సాగుతుంది. అంతేకాకుండా అంతేగాక రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉండటంతో పాటు రాష్ట్రంలోని వైఎస్సార్సీపీ నేతల్లో ముఖ్యమైనవక్తగా మంచిపేరున్న సుధాకరబాబు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ, నారా చంద్రబాబుతో ఆయన అనుచరులను గట్టిగా ఎదుర్కొనడంలో సుధాకరబాబు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటాడనేది అధిష్టానం గుర్తించిన ముఖ్యమైన అంశం. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని దళిత సామాజిక వర్గంలోఎక్కువ ప్రాచుర్యం, ప్రాధాన్యత పొందడంతో పాటు రాష్ట్రంలో మంచివక్తగా పేరున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ముఖ్య విధేయతతో పాటు చక్కటి సంబంధాలు కలిగి ఉన్న సుధాకరబాబుకు నూటికి నూరు శాతం రాష్ట్ర మంత్రివర్గంలో చోటు లభిస్తుందనేది ఖాయం అని అందరూ అనుకుంటున్నారు.

## మహిళా రక్షణకు పెద్దపీట వేస్తున్న ఇంకొల్లు పోలీస్



ఇంకొల్లు, మార్చి31, ప్రజాపాలన : ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాలమేరకు, ఇంకొల్లు సి.ఐ.పి.సుబ్బారావు పర్యవేక్షణలో, యస్.ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో, ఇంకొల్లు లోని డీసీఆర్ఎమ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు, సైబర్ సేఫ్టీ, దిశాయాప్, మహిళారక్షణ చట్టాలపై, వివిధ అంశాలపై, ఎస్.ఐ.ప్రసాద్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దిశ యాప్ పై అవగాహన కల్పించి, అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా ఉపయోగకరమో వివరించి, దిశాయాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వలన కలిగే పర్యావసానాలు తెలియజేసి, అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో గుర్తించాలన్నారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను తెలియజేసారు. రోడ్ ఆక్సిడెంట్స్ జరిగే కారణాలు, పాటించాల్సిన ట్రాఫిక్ నిబంధనలను మరియు ఇతర అంశాలపై ప్రత్యేక అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎ.ఆర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల దాతృత్వం



చీరాల, మార్చి31, ప్రజాపాలన : స్థానిక ఎ.ఆర్ ఉన్నత పాఠశాల ఆదినారాయణపురం పాఠశాల నుండి, 2022 మార్చిలో 10వ తరగతి చదువుతూ, పబ్లిక్ పరీక్షలు వ్రాయనున్న విద్యార్థులకు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ ను ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి, భౌతిక శాస్త్రం మెటీరియల్ ను, సైన్సు ఉపాధ్యాయులు పెంటేల వెంకటరావు, సాంఘిక శాస్త్రం మెటీరియల్ను యం.పుష్పరాజు, బయాలజి మెటీరియల్ షేక్ సభీహ బేగం,లు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులుమాట్లాడుతూ, రెండు సంవత్సరా లుగా కరోనాతో పబ్లిక్ పరీక్షలు జరుగ లేదని, ఈ సంవత్సరం మరల పరీక్షలు జరగడం చాలా సంతోషించదగిన అంశమని, అందరూ ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో, ఉండాలని, యువత పెడత్రోవ పడితే, అది సమాజానికి దేశానికి చేటని అన్నారు. సబ్జక్టు ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రేయస్సు కోరి, స్టడి మెటీరియల్ యివ్వడం చాలా సంతోషకరమని అంటూ, వారి దాతృత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. శ్రీనివాసులరెడ్డి, ఆర్.రామాంజనీదేవి, జి.శ్రీనివాసరావు, సుహాసిని, వాత్సల్య, హజరత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి



కారంపూడి, మార్చ్31 ప్రజాపాలన ప్రతినిధి :పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని పెంచుకుంటూ పోతూ ప్రజలపై మోయలేని భారం మోపుతోందని అన్నారు. బస్ ఛార్జీలు,ఇసుక ధరలు,మద్యం ధరలు,సిమెంట్ ధరలు,ఇంటి పన్నులు,చెత్త పన్నులు ,నిత్యావసరాల ధరలు,పెట్రోల్ డీజిల్ ధరలు ఇలా అన్ని పెంచి సామాన్యుడు బ్రతకలేని పరిస్థితి కల్పిస్తుందనిఅన్నారు. విద్యుత్ కోతలతో ఇబ్బంది పెడుతూ మరోవైపు విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గ చర్యని. గత ప్రభుత్వ హాయం లో విద్యుత్ కోతలు లేకుండా చూస్తే ఈ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ లేకుండా చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి పెంచిన విద్యుత్ ధరలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరు అంజయ్య,పంగులూరు పుల్లయ్య,చప్పిడి రాము,తండా మస్తాన్ జాని,కటికల బాలకృష్ణ,దోర్నాల బ్రహ్మ రెడ్డి,బాలు నాయక్,కాల్వ పేరయ్య,తుపాకుల రత్తయ్య పాల్గొన్నారు.

## సేవాదృక్పథంతో మెరుగైన వైద్యసేవలు అందించాలి: శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, కరణం వెంకటేష్‌లు



చీరాల,మార్చి31, ప్రజాపాలన : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యశాలకు వచ్చే ప్రజలకు భరోసాకల్పిస్తూ, వారికి ఆరోగ్యరక్షణ కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్, వైసిపి స్పోక్స్‌మెన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌బాబు, ప్రముఖ వైద్యులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి.అమృతపాణి మరియు మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు లు అన్నారు. చీరాల పట్టణ పరిధి, లోని టిటిడికళ్యాణ మండపం ఎదురు, అగాపే సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి, ముఖ్యఅతిధులుగా వారు హాజరైయ్యా రు. బైరెడ్డి సిధార్థ రెడ్డికి యువత కేరింతలు నడుమ బైక్ ర్యాలీ నిర్వహించి, సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, వైద్యశాలలో ఉన్న వివిధ విభాగాలను ప్రారంభించారు. వైద్యశాల అధినేత డాక్టర్ రాజా సిల్వన్ వైద్యశాల లో ఉన్న వివిధ విభాగాలను వారికి వివరించారు. అనంతరం వైద్యశాలయాజమాన్యం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, దివంగత మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ సేవలు, ఇప్పుడు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తూ, ప్రభుత్వవైద్యశాలల్లో కార్పోరేట్ వైద్యసేవలు అందిస్తూ ఉన్నారని, పేద ప్రజల వైద్య ప్రధాతగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించి, మంచిపేరు ప్రతిష్టలు వచ్చేవిధంగా హాస్పిటల్ యాజమాన్యం కృషిచేయాలని కోరారు. వైసీపీ యువనేత కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ, అగాపే అనే పేరు వినగానే, అదో రకమైన ఆనందం కలిగిందని, అగపే అనగానే అంతులేని ప్రేమ అనే అర్థం కనుక, రోగులయెడల అంతులేనిప్రేమ కలిగిఉండాలని సూచించారు. జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ, చీరాల పట్టణంలో కార్పోరేట్ వైద్యసేవలు అందించేందుకు, పరిసరప్రాంతాల ప్రజలకు అందుబాటులో, మరో ఆణిముత్యం అగాపేహాస్పిటల్‌ను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. హాస్పిటల్ యండి రాజాసిల్వన్ మాట్లాడుతూ, అందరి సహాయసహకారాలు, సూచనలు అమలు చేసేవిధంగా ముందుకు సాగుతామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శాప్ చైర్మన్ మరియు వైసీపీ స్పోక్స్ మెన్ బైరెడ్డి సిధార్థ రెడ్డి,వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌బాబు, వైసీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ అమృతఫాణి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీని వానరావు, హాస్పిటల్‌యండి డాక్టర్ రాజా సిల్వన్, అగాపే హాస్పటల్ వైద్యులు డాక్టర్ మీనకుమారి,డాక్టర్ ప్రకాస్, డాక్టర్ కిరణ్,డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ చందన్, డాక్టర్ ప్రియాంక రెడ్డి, సుస్మా,పాల్ ప్రశాంత్, జానీ,లక్ష్మారెడ్డి, అభినయ్ రాయ్, హాస్పిటల్ అడ్మిన్స్ మనోజ్, సాల్మన్ రాజు,ఫార్మసీ అధినేత హేమంత్, ల్యాబ్ రమేష్,అడ్మిన్ అనిల్, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, వార్డ్ బాయ్స్,వైసీపీ నాయకులు పేర్లి నాని, బండికళ్ల నరేష్, డేవిడ్ పాల్,బాంబే సురేష్,మున్సిపల్ కౌన్సిలర్స్ వెంకట్రావు, గోలి రవి కుమార్, అనిల్ కుమార్, కోడూరి ప్రసాద్ రెడ్డి ,బైరెడ్డి సిధార్థ రెడ్డి అభిమానులు, మహిళలు, కరణం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి ముస్లిం సమాజం హర్షాతిరేకాలు



పొన్నూరు మార్చ్31 (ప్రజా పలన ప్రతినిధి) :రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆఫీసుల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగస్తులకు సాయంత్రం సమయంలో ఉపవాసం పూర్తి అయ్యే సమయానికి కార్యాలయం సమయం కంటే ఒక గంట ముందు వెళ్లే అవకాశం కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేయటం పట్ల పొన్నూరు ముస్లిం సమాజం హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పొన్నూరు ముస్లిం పెద్దలతో పాటు ఉద్యోగస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన్ లైన్ లోనే నీటి తీరువా బిల్లులు కట్టాలి: తాసిల్దార్ రత్నం




పొన్నూరు మార్చ్31 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలంలోని వ్యవసాయ భూమి గల ప్రతి రైతు నీటి తీరువా పన్నులను ఏప్రిల్ 1 నుండి ఆన్లైన్ లో గాని గ్రామ సచివాలయాలలొ చెల్లించాలని మండల తాసిల్దార్ రత్నం తెలిపారు. ప్రస్తుత మండలం లో రూ. 1.45 కోట్లు వసూలు చేయాలన్నారు. ప్రతి రైతు భూమిని ఆన్లైన్ లో పొందుపరచామని తెలిపారు. దీని ద్వారా నీటి తీరువా చెల్లించేందుకు రైతులకు సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి రైతు నీటి తీరువా పన్ను సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు.

## "విక్రాంత్ రోణ" కోసం ఇద్దరు లెజెండరీ యాక్టర్స్!




శాండల్‌వుడ్ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హీరోగా విక్రాంత్ రోణ అనే మాగ్నమ్ ఓపస్‌తో తన అభిమానులను మరియు ప్రేక్షకులను అలరించడానికి వస్తున్నాడు. అనూప్ భండారి దర్శకత్వం వహించిన ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నిరూప్ భండారి, నీతా అశోక్ మరియు జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 2, 2022న ఉదయం 09:55 గంటలకు లాంచ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పుడు, మేకర్స్ మెగా అప్‌డేట్‌తో ముందుకు వచ్చారు. విక్రాంత్ రోనా తెలుగు టీజర్‌ను మెగాస్టార్ చిరంజీవి ఆవిష్కరించనున్నట్లు వారు ప్రకటించారు. కాగా, మలయాళ వెర్షన్‌ను మోహన్‌లాల్ రిలీజ్ చేయనున్నారు. షాలిని ఆర్ట్స్ బ్యానర్‌పై జాక్ మంజునాథ్, షాలిని మంజునాథ్ నిర్మిస్తున్న ఈ సినిమా కన్నడ, తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో కూడా థియేటర్లలో విడుదలవుతోంది. బి అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఏప్రిల్ 2, 2022న విడుదల తేదీని మేకర్స్ ప్రకటిస్తారని తెలుస్తోంది.

## కేజీఎఫ్ 2 సెన్సార్ టాక్ అండ్ రన్ టైమ్

కన్నడ స్టార్ యశ్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన కేజీఎఫ్ 2 చిత్రం విడుదలకు సిద్దం అయ్యింది. కేజీఎఫ్ 1 వచ్చి ఏళ్లు గడుస్తోంది. ఆ సినిమా లోని యాక్షన్ సన్నివేశాలకు మరియు హీరో పాత్రకు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు అనడంలో సందేహం లేదు. అంతటి హీరోయిజంను అది కూడా నెగటివ్ షేడ్స్ తో చూపించడం కేవలం ప్రశాంత్ నీల్ కే సాధ్యం అయ్యింది అంటూ మొత్తం ఇండియన్ సినీ అభిమానులు కామెంట్స్ చేశారు. ఇప్పుడు కేజీఎఫ్ 2 సినిమా తో అంతకు మించి అంటూ అద్భుతమైన యశ్ ను చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా ను ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ భారీ వసూళ్లు నమోదు చేసిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ 2 అంతకు కనీసం రెండు లేదా మూడు రెట్ల వసూళ్లు నమోదు చేస్తుందని కన్నడ సినీ అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గంకేజీఎఫ్ 2 సెన్సార్ టాక్ అండ్ రన్ టైమ్ పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు సెన్సార్ కార్యక్రమాలు ముగించారు. ఈ సినిమా కు యూ/ఎ సర్టిఫికెట్ ను సెన్సార్ బోర్డ్ వారు ఇవ్వడం జరిగిందట. ఇక సెన్సార్ బోర్డ్ నుండి ఈ సినిమాకు చాలా పాజిటివ్ గా సినిమా టాక్ వచ్చిందని.. అంతే కాకుండా మొదటి పార్ట్ తో పోల్చితే ఈ సినిమా లో యాక్షన్ సన్నివేశాలు మరింత హై ఓల్టేజ్ తో ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. కేజీఎఫ్ 2 సినిమా రన్ టైమ్ ను 2 గంటల 49 నిమిషాలు గా ఖరారు చేశారు. ఇటీవల విడుదల చేసిన ఆర్ ఆర్ ఆర్ సినిమా మూడు గంటలకు పైగా ఉంది. కనుక కేజీఎఫ్ 2 కూడా ఖచ్చితంగా మూడు గంటలు ఉంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేశారు. అదే విధంగా కేజీఎఫ్ 2 యొక్క హీరోయిజం సన్నివేశాలు హైలైట్ గా ఉంటాయని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు. ఈ సమయంలో




సినిమా రన్ టైమ్ ను అనుకున్నట్లుగా కాకుండా కాస్త జాగ్రత్తగానే పావు తక్కువ మూడు గంటలకు నిర్ణయించడం అభినందనీయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేజీఎఫ్ 2 సినిమా లో యశ్ కు జోడీగా శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించగా కీలక పాత్రలో సంజయ్ దత్.. రావు రమేష్.. రవీనా.. ప్రకాష్ రాజ్ లు నటించారు. ఇండియన్ బాక్సాఫీస్ ను కేజీఎఫ్ 2 కుమ్మేస్తుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉంది.

## రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు' ముహూర్తం ఖరారు




రవితేజ వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్దకు వచ్చేందుకు సిద్దం అవుతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే ఖిలాడి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. త్వరలోనే రామారావు ఆన్ డ్యూటీ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అయ్యాడు. మరో వైపు ఈయన నటిస్తున్న ధమాకా సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. మరో వైపు చిరంజీవితో కలిసి వాల్తేరు వీరన్న సినిమాలో బాబీ దర్శకత్వంలో నటిస్తున్నాడు. ఇన్ని సినిమాలు కాకుండా రాక్షసుడు అనే సినిమాను కూడా ఇప్పటికే ప్రారంభించాడు. ఈ ఏడాది రవితేజ సినిమాల జాతర కంటిన్యూ అన్నట్లుగా మరో సినిమాను మొదలు పెట్టేందుకు రవితేజ సిద్దం అయ్యాడు. ఆమధ్య రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో 'టైగర్ నాగేశ్వరరావు' అనే సినిమా ను ప్రకటించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా ఈ సినిమా అనుకున్నా కొన్ని కారణాల వల్ల రవితేజ వద్దకు వచ్చింది. రవితేజ ఖచ్చితంగా టైగర్ నాగేశ్వరరావు పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తాడని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు. ఈ సమయంలో రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి ఆయన అభిమానుల్లో ఆనందాన్ని నింపింది. ఏప్రిల్ 2వ తారీకున ఈ సినిమా ముహూర్తం ను ఖరారు చేయడం జరిగింది. అంతే కాకుండా ఆ రోజు రవితేజ టైగర్ నాగేశ్వరరావు లుక్ ను కూడా రివీల్ చేస్తారట. టైగర్ నాగేశ్వరరావు ఒక గజ దొంగగా పేరు మోశాడు. ఆయన ఎంతో మందికి సాయం చేయడం తో పాటు ఎన్నో దొంగతనాల కేసుల్లో దోషిగా ఉన్నాడు. ఆయన పోలీసులకు అప్పట్లో చుక్కలు చూపించాడు అనేది టాక్. ఆయన దొంగతనాల వెనుక ఒక మంచి ఉద్దేశ్యం ఉండేది అంటూ కథలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. అసలు విషయం ఏంటీ అనేది తెలియదు. రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మించబోతున్న ఈ సినిమా లో టైగర్ నాగేశ్వరరావు జీవిత చరిత్రను కాస్త కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా రవితేజ ఇమేజ్ కు తగ్గట్లుగా తెరకెక్కించబోతున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. ఏప్రిల్ 2న సినిమా షూటింగ్ ప్రారంభం అంటూ ప్రకటించేందుకు షేర్ చేసిన పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. తాళం పగులకొట్టి.. దానికి రక్తం ఉండటంతో కాస్త ఎక్కువ ఆసక్తిని కలిగేలా చేస్తుంది అనడంలో సందేహం లేదు. టైగర్ నాగేశ్వరరావు గా రవితేజ లుక్ ఎలా ఉండబోతుంది అనేది ప్రతి ఒక్కరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## రూమర్ లపై స్పందించిన అలియా భట్


In today's randomness I've heard that I apparently deleted my RRR posts because I'm upset with the team.

I sincerely request everyone not to make assumptions based on something as random as an Instagram grid. I ALWAYS realign old video posts from my profile grid because I prefer it to look less cluttered.

I am eternally grateful that I got to be a part of the world of RRR. I loved playing Sita, I loved being directed by Rajamouli Sir, I loved working with Tarak and Charan - I loved every single thing about my experience on this film.

The only reason I'm bothering to clarify this is because Rajamouli Sir and the team have put in years of effort and energy to bring this beautiful film to life and I refuse to let any misinformation around the film and experience slide.



రాజమౌళి తెరకెక్కించిన భారీ మల్టీస్టారర్ మూవీ ట్రిపుల్ ఆర్. దాదాపు మూడున్నరేళ్ల విరామం తరువాత ఈ మూవీ ఎట్టకేలకు మార్చి 25న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం వరల్డ్ వైడ్ గా రికార్డులు తిరగరాస్తూ సరికొత్త చరిత్రని లిఖిస్తోంది. మన దేశంలోనే కాకుండా ట్రిపుల్ ఆర్ మేనియా యుఎస్ లో పతాక స్థాయికి చేరింది. భాష రాకపోయినా కానీ అక్కడి వారు ఈ చిత్రాన్ని ఎగబడి మరీ చూస్తున్నారు. సినిమాపై ఆసక్తికరంగా సోషల్ మీడియా ట్వీట్టర్ వేదికగా ట్రిపుల్ ఆర్ ఓ అద్భుతం అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ బాహుబలి రికార్డ్స్ ని అధిగమించేసి బాలీవుడ్ లో 200 కోట్ల క్లబ్ లో చేరబోతోందంటూ ప్రచారం జరుగుతోంది. ఎన్టీఆర్ రామ్ చరణ్ ల నటనకు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్న వేళ సెలబ్రిటీలు సినీ స్టార్స్ సినిమాపై హీరోలు డైరెక్టర్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ ఓ అద్భుతం అని ఓ ఎపిక్ మూవీ అని కొనియాడుతున్నారు. ఇదిలా వుంటే ఈ చిత్ర బృందంపై అలిగిన హీరోయిన్ అలియాభట్ తన సోషల్ మీడియా అకౌంట్ లో వున్న ట్రిపుల్ ఆర్ పిక్స్ ని తొలగించిందంటూ గత రెండు రోజులుగా నెట్టింట ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న తనకు సినిమాలో సరైన ప్రాధాన్యత నివ్వలేదని తనకు సంబంధించిన చాలా వరకు సీన్ లని డైరెక్టర్ తొలగించాడని ఫీలైన అలియా భట్ కావాలనే తన సోసల్ మీడియా అకౌంట్ లలో వున్న ట్రిపుల్ ఆర్ కు సంబంధించిన పోస్ట్ లని డిలీట్ చేసిందని ప్రచారం మొదలైంది. ఈ ప్రచారం తన చెవిన పడటంతో మొత్తానికి అలియా భట్ మొత్తాని గురువారం సోషల్ మీడియా వేదికగా స్పందించింది. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్ట్ ని షేర్ చేసింది. ట్రిపుల్ ఆర్ విషయంలో నేను అప్ సెట్ అయ్యానని ఆకారణంగానే నా సోషల్ మీడియా అకౌంట్ లో వున్న మూవీ ఫొటోస్ ని తొలగించానంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఈ రోజే విన్నాను. ఇన్ స్టాలో దీనిపై రాద్ధాంతం చేయవద్దని అందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను ప్రతీసారి సోషల్ అకౌంట్ లో వున్న ప్రతీ ఓల్డ్ వీడియోస్ ని ఫొటోలని సాధారణం గా తొలగిస్తూ వుంటాను. అదే క్రమంలో ఈ ఫొటోలని కూడా తొలగించాను అంతే. ట్రిపుల్ ఆర్ ప్రపంచంలో లో నేను ఓ భాగం అయినందుకు చాలా గర్వపడుతున్నాను. సీత పాత్రలో నటించడాన్ని చాలా ఇష్టపడ్డాను అని తెలిపింది అలియా భట్. అంతే కాకుండా ఈ మూవీలో రాజమౌళి డైరెక్షన్ లో నటించడానికి ఇష్టపడ్డాను. అలాగే చరణ్ ఎన్టీఆర్ లతో కలిసి స్క్రీన్ పంచుకోవడాన్ని ప్రేమించాను. తాజా వార్తలపై నేను వివరణ ఇవ్వడానికి ప్రధాన కారణం రాజమౌళి సర్ ఆయన టీమ్ ఎన్నో ఏళ్ల శ్రమించి ఈ అందమైన చిత్రాన్ని మీ ముందుకు తీసుకొచ్చారు. అలాంటి సినిమా చుట్టూ తప్పుడు ప్రచారం జరగడాన్ని నివారించడానికే వివరణ ఇస్తున్నాను అని తన పోస్ట్ లో వెల్లడించింది అలియా. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

## ఆరో రోజు దూకుడు కొనసాగించిన "ఆర్ఆర్ఆర్"




జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన రౌద్రం రణం రుధిరం చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అల్లూరి సీతారామరాజు పాత్రలో, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొమురం భీమ్ పాత్రలో జీవించారు అని చెప్పాలి. వీరి నటనకు, జక్కన్న దర్శకత్వం కి, ఎంఎం కీరవాణి మ్యూజిక్ కి ప్రేక్షకులు, అభిమానులు ఫిదా అవుతున్నారు. అదే రీతిలో బాక్సాఫీస్ వద్ద ఆరో రోజు దూకుడును కొనసాగిస్తోంది ఈ చిత్రం. ఆరో రోజు తెలుగు రాష్ట్రాల్లో 9.5 కోట్ల రూపాయల కి పైగా షేర్ ను సాధించిన ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ 180 కోట్ల కి పైగా వసూళ్లను సాధించి సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. అదే విధంగా బాలీవుడ్ లో సైతం ఈ చిత్రం భారీ వసూళ్లను రాబడుతోంది. అక్కడ హిందీ లో మరో 13 కోట్ల రూపాయల కి పైగా వసూళ్లను రాబట్టగా, ఇప్పటి వరకూ 120 కోట్ల కు పైగా వసూళ్లను రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. విడుదలైన అన్ని చోట్ల ఈ చిత్రం పాజిటివ్ టాక్ సొంతం చేసుకోవడం తో బాక్సాఫీస్ వద్ద హిట్ గా నిలవనుంది. ఈ చిత్రం లాంగ్ రన్ లో ఏ రేంజ్ వసూళ్లను రాబడుతోంది అనే దాని పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ముగ్గురు బ్రదర్స్ కి వీకెండ్ రిసార్ట్..?

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. అల్లు శిరీష్ లకు అన్నగారు అల్లు బాబి. ఆయన ఇటీవల నిర్మాతగా బిజీ అయ్యారు. నటుడిగానూ ఓ సినిమాలో కనిపించనుండడం ఆసక్తిని కలిగించింది. ఇకపోతే బాబీ కి ఒక డ్రీమ్ ఉండేది. తమ ముగ్గురు సోదరులు కలిసి ఒక రిసార్ట్ లో రిలాక్స్ అయ్యేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో రిసార్ట్ నిర్మించాలని అనుకున్నారట. హైదరాబాద్ ఔటర్ లో ఉన్న 11 ఎకరాల తోటలో దీనిని నిర్మించాలనుకున్నారు. కానీ వీలుపడలేదు. కాలక్రమంలో హైదరాబాద్ వేగంగా విస్తరించేయడం తమ స్థలం చుట్టూ ఏకంగా హై ఎండ్ భవంతులు నిర్మించి కమర్షియల్ స్పేస్ గా మార్చేయడంతో ఆ తర్వాత అదే స్థలంలో స్టూడియోని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ ఫిలిం స్టూడియో నిర్మాణంలో ఉంది. దీనివల్ల సమీపంలోని టెక్నీషయన్లకు సౌకర్యంగా ఉంటుందని వారు కూతవేటు దూరంలో అన్ని సదుపాయాల్ని అందిపుచ్చుకోవచ్చని ఇలా ప్లాన్ చేశామని ప్రముఖ మీడియాకు బాబి తెలిపారు. తాను పరిచయం చేసిన క్యూబ్ సిస్టమ్ .. టికెట్ దాదా గురించి కూడా ఆయన మాట్లాడారు. తొలిగా పరిచయం చేసేది తనకు కిక్కిస్తుందని బాబి అన్నారు. నిజానికి 11 ఎకరాల స్థలం కొన్నపుడు స్టూడియో ఆలోచనే లేదట. సిటీకి దూరంగా ఉంది కాబట్టి అక్కడ రిసార్ట్ అయితేనే బావుంటుందనుకున్నారట. ఇక్కడ కనీసం వృద్ధుల కోసం ఆయుర్వేదిక్ రిసార్ట్ కమ్ వెల్ నెస్ సెంటర్ నిర్మించాలని కూడా అనుకున్నా ఆ తర్వాత డ్రాప్ అయ్యి స్టూడియో నిర్మిస్తున్నారు. ఆసక్తికరంగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఇటీవల తన ఖరీదైన కోకాపేట భూముల గురించి ప్రస్థావించారు. ఇందులో తన చెల్లెళ్లకు వాటా ఇవ్వాలని వదినమ్మ అయిన శ్రీమతి సురేఖ తనను అడగడం ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఔటర్ లో చిరు ఏం నిర్మిస్తారు? అల్లూ స్టూడియోలానే!? ఏదైనా



నిర్మిస్తారా? అంటే ఇంతకుముందు దీనిగురించి చాలా చర్చ సాగింది. కానీ దానిపై ఎలాంటి అప్ డేట్ లేదు. ప్రస్తుతానికి కోకాపేట భూముల్లో సెట్లు నిర్మించి సినిమాలు తీస్తున్న సంగతి తెలిసినదే

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com